స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 123 | సోమవారం, సెప్టెంబర్ 21, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 123 | MONDAY, SEPTEMBER 21, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## రోడ్డు ప్రమాదంలో ప్రముఖ న్యూరాలజిస్ట్ సజీవ దహనం

- అదుపుతప్పి రోడ్డు అంచున రక్షణగోడను బలంగా ఢీకొన్న
- వోల్వో ఎలక్ట్రిక్ కారు.. క్షణాల్లోనే కారును చుట్టేసిన మంటలు
- సూర్యాపేట సమీపంలోని పిల్లలమర్రి వద్ద ఘటన

2

## దళిత, గిరిజన భూములకు
# సంపూర్ణ రక్షణ

- అంగుళం భూమిని కూడా ప్రభుత్వం తీసుకోదు
- విషప్రచారాన్ని నమ్మొద్దు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 20 (వార్త వేదిక సూర్య): దళితులు, గిరిజనుల భూములను లాక్కోవడం ప్రజా ప్రభుత్వ విధానం కాదని, వారి అంగుళం భూమిని కూడా ప్రభుత్వం తీసుకోదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం దళితుల భూములకు సంపూర్ణ రక్షణగా నిలుస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో భరోసా ఇచ్చారు. సామాజిక న్యాయం, పేదల సంక్షేమం, అణగారిన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పాలనలో ఎప్పుడూ ప్రధాన ప్రాధాన్యతలుగా ఉన్నాయని మంత్రి తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో భూ సంస్కరణలు, భూ పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా భూమిలేని దళితులకు భూములు అందించి హక్కులు కల్పించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాలకు ఉందన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలో దళితులకు సుమారు 25 లక్షల ఎకరాల భూముల పంపిణీ, పోడు భూముల విషయంలో గిరిజనులకు సుమారు 2 లక్షల ఎకరాలపై హక్కులు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దేనని పేర్కొన్నారు. భూమిలేని వారికి భూమి, హక్కులు లేని వారికి హక్కులు కల్పించడమే కాంగ్రెస్ విధానమని పొంగులేటి స్పష్టం చేశారు. దళిత, గిరిజనుల భూ హక్కులను కాపాడుతూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు.

### భూ రికార్డుల పరిశీలనపై అపోహలు వద్దు

భూములకు సంబంధించిన రికార్డుల పరిశీలన, సర్వేలు, భూ సమస్యల పరిష్కార ప్రక్రియలను ప్రజల భూములను స్వాధీనం చేసుకునేందుకు చేపడుతున్న చర్యలుగా భావించడం సరికాదని మంత్రి అన్నారు. భూములపై ప్రజలకు ఉన్న హక్కులను స్పష్టంగా నమోదు చేయడం, భూ వివాదాలను పరిష్కరించడం, హక్కులకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని వివరించారు. రీ-సర్వే ద్వారా భూముల వాస్తవ పరిస్థితులను గుర్తించి దళితులు, గిరిజనులకు హక్కులు కల్పిస్తున్నామని తెలిపారు. సూర్యాపేట జిల్లా నూతనకల్, మద్దిరాల ప్రాంతంలోని 15 రెవెన్యూ గ్రామాలతో పాటు మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురంలో దశాబ్దాలుగా ఉన్న భూ సమస్యలకు పరిష్కారం చూపించామని పేర్కొన్నారు. భూమిపై హక్కులు కల్పించడం ద్వారా వారికి ప్రభుత్వ పథకాలు, ఇతర ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

### విషప్రచారాన్ని నమ్మొద్దు

కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం దళితుల భూముల విషయంలో భయాందోళనలు సృష్టిస్తూ విషప్రచారం చేస్తున్నారని పొంగులేటి ఆరోపించారు. దళితులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూసే ప్రయత్నాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "ఎవరో ఏదో చెప్పారని భయపడాల్సిన అవసరం లేదు. మీ భూముల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన భరోసా ఇస్తోంది. మీ భూమిని ప్రభుత్వం లాక్కోదు. మీ భూముల విషయంలో ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదు. ప్రజా ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది" అని మంత్రి పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చి, విస్మరించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాటలను నమ్మకూడదని సూచించారు. దళిత, గిరిజనులకు వారి భూములపై హక్కులను కల్పించి మరింత పటిష్ఠం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. దళిత కుటుంబాలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, సీఎం రేవంత్ నాయకత్వంలోని ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి భరోసా ఇచ్చారు.



## మాస్కోపై డ్రోన్లతో దండెత్తిన ఉక్రెయిన్

### ఒకేసారి 1,600కు పైగా డ్రోన్లతో రష్యాపై విరుచుకుపడ్డ ఉక్రెయిన్

- యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇదే అతిపెద్ద డ్రోన్ దాడి
- ఓ చమురు శుద్ధి కర్మాగారం ధ్వంసం.. నలుగురి మృతి
- ఇకనైనా మాస్కో యుద్ధాన్ని ముగించాలి: జెలెన్‌స్కీ

కీవ్, సెప్టెంబరు 20: ఉక్రెయిన్ దళాలు రష్యాపై భారీ డ్రోన్ దాడి చేశాయి. శనివారం అర్ధరాత్రి నుంచి తెల్లవారు జాము వరకు ఏకంగా 1,600కి పైగా డ్రోన్లను ప్రయోగించాయి. రష్యాలో పార్లమెంట్ ఎన్నికల చివరి రోజున ఈ దాడులు జరగడం గమనార్హం. క్రిమియా, నల్లసముద్రంతో పాటు తమ దేశవ్యాప్తంగా 1,100కిపైగా డ్రోన్లను కూల్చేశామని రష్యా రక్షణ శాఖ ప్రకటించింది. ఈ దాడుల్లో కనీసం నలుగురు మృతి చెందగా.. 20 మందికి పైగా గాయపడ్డారు. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇదే మిగతా 2లో..



## కరవు పరిస్థితులకు గత ప్రభుత్వ వైఫల్యాలే కారణం

- బీఆర్ఎస్ నేతలు రైతుల పాలల్లో మొసలికన్నీరు కారుస్తున్నారు
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

2 లో..

## కాంగ్రెస్ చేతకాని పాలనతో
# ప్రజలు విసిగిపోయారు

- మళ్లీ కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు: హరీశ్‌రావు
- కరెంట్ సరఫరాపై ఎంపీ చామల, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బహిరంగ చర్చకు రావాలి
- ఫిరాయింపు హామీలు, రైతు సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసిన మాజీ మంత్రి



హైదరాబాద్, సెప్టెంబర్ 20 (వార్తా వేదిక సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతో ప్రజలు విసిగిపోయారని, మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం రావాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని మోటకొండూరు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిరబోయిన మల్లేష్ యాదవ్, వేణు ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి, ప్రభుత్వ విప్ ఉన్నప్పటికీ వందలాది మంది సీనియర్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరడం ప్రజల్లో మార్పునకు సంకేతమని హరీశ్‌రావు పేర్కొన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలు కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సునీతా మహేందర్‌రెడ్డి, భిక్షమయ్య గౌడ్, పైళ్ల శేఖర్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నేతలు కర్నె ప్రభాకర్, క్యామ మల్లేశం, మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### కరెంట్ సరఫరాపై బహిరంగ చర్చకు రావాలి

కేసీఆర్ హయాంలో మిగతా 2లో..



## బీసీల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఐక్య పోరాటం

- 2027 జనాభా లెక్కల్లో ఓబీసీ కాలమ్ చేర్చి కులగణన చేపట్టాలి
- బీసీల జనాభా ప్రాతిపదికన న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్

2 లో..



## మాదకద్రవ్యాల రహిత సమాజంతోనే వికసిత భారత్

- బీసీల హక్కుల మాదిరిగానే యువత భవిష్యత్తు కోసం ఐక్య ఉద్యమం అవసరం
- నశా ముక్త్ భారత్ సైక్లింగ్ రైడ్‌లో డా.కె.లక్ష్మణ్

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (వార్తా వేదిక సూర్య): మాదకద్రవ్యాలు లేని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంతోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షించిన వికసిత్ భారత్ సాధ్యమవుతుందని బీజేపీ జాతీయ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, రాజ్యసభ ఎంపీ డా.కె.లక్ష్మణ్ అన్నారు. యువతను మిగతా 2లో..




గణపతి ఉత్సవాలనగానే ముందుగా గుర్తొచ్చేది హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ బడా గణేశుడు. పంచముఖ సంకటహర మహాగణపతి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చే ఆ గణనాథుడిని కనులారా వీక్షించేందుకు భక్తులు లక్షలాది సంఖ్యలో పోటెత్తినట్లు చూపిస్తున్న డ్రోన్ ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఖైరతాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.




## భూ దందాలు, శాంతిభద్రతలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి

- కాంగ్రెస్ ఎంపీలు ప్రజా సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావించాలి
- బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్

2 లో..

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 123
సోమవారం
21 సెప్టెంబర్, 2026



# రోడ్డు ప్రమాదంలో ప్రముఖ న్యూరాలజిస్ట్ సజీవ దహనం

సూర్యాపేట, సెప్టెంబరు 20 (వార్త వేదిక సూర్య):



వేలాది మంది ప్రాణాలను కాపాడిన ఓ ప్రముఖ వైద్యుడిని.. విధి నిర్దయగా బలితీసుకుంది. కుమార్తె పుట్టిన రోజు వేడుకకు వెళుతూ, రోడ్డు ప్రమాదానికి గురై కారులోనే సజీవ దహనమయ్యారు. తెలంగాణలోని సూర్యాపేట జిల్లా పిల్లలమర్రి సమీపంలో జరిగిన ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా కేంద్రంలోని మమత ఆస్పత్రిలో న్యూరో సర్జన్‌గా పనిచేస్తున్న డాక్టర్ కాసుకుర్తి జగదీశ్ (50) ఆదివారం తెల్లవారుజామున 5 గంటలకు తన వోల్వో కారులో ఖమ్మం నుంచి హైదరాబాద్‌కు బయలుదేరారు. సూర్యాపేట మునిసిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి అండర్‌పాస్ సమీపంలోకి రాగానే.. జాతీయ రహదారి 365పై 7 గంటల సమయంలో, ఆయన ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి రోడ్డుకు పక్కన ఉన్న రక్షణ గోడను బలంగా ఢీకొట్టింది. ఇంజన్ భాగంలో మంటలు చెలరేగి క్షణాల వ్యవధిలోనే కారు మొత్తానికి వ్యాపించాయి. జగదీశ్ సీటు బెల్టు పెట్టుకుని ఉండడం, కారు డోర్లు లాక్ అవ్వడంతో బయటకు రాలేకపోయారు. సీటు బెల్టు తీసి, డ్రైవింగ్ పక్క సీటులోకి వచ్చినప్పటికీ మంటలు పూర్తిగా చుట్టుముట్టడంతో బయటపడలేక సజీవదహనం అయ్యారు. కారు మసిబొగ్గుగా మారడం, వైద్యుడి శరీర భాగాలు కూడా గుర్తుపట్టలేని విధంగా కాలిపోవడం ప్రమాద తీవ్రతను తెలియజేస్తోంది. ఫైర్ సిబ్బంది సాయంతో పోలీసులు మంటలు ఆర్పివేశారు. శరీర భాగాలను పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఆస్పత్రికి తరలించారు.

**కుమార్తె పుట్టిన రోజుకు వెళ్తుండగా..**

డాక్టర్ జగదీశ్‌కు ఇద్దరు కుమార్తెలు. భార్య సుమ హైదరాబాద్‌లోని ఓ మెడికల్ కాలేజీలో బయోకెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తుండగా, కుమార్తెలు ఆమెతో పాటే ఉండి చదువుకుంటున్నారు. సోమవారం పెద్ద కుమార్తె నేహ పుట్టినరోజు కావడంతో జగదీశ్ హైదరాబాద్ ప్రయాణమయ్యారు. డ్రైవర్ రాకపోవడంతో తానే స్వయంగా కారులో బయలుదేరి ప్రమాదం బారినపడ్డారు. శనివారం రాత్రి మమతా ఆస్పత్రిలో నిర్వహించిన వినాయకచవితి వేడుకల్లో పాల్గొన్నారు. వైద్య కళాశాల విద్యార్థులు, సిబ్బందితో కలిసి ఆడిపాడారు. అదేరోజు అర్ధరాత్రి ఓ రోగికి శస్త్రచికిత్స కూడా నిర్వహించారు. తెల్లవారే సరికి ఆయనలేరన్న వార్త తోటి వైద్యులు, కుటుంబసభ్యులను షాక్‌కు గురిచేసింది.

**7 వేల ఆపరేషన్లు.. ఆపదలో ఉన్న వారికి సాయం**

నిరుపేద కుటుంబంలో పుట్టి.. ఉన్నత స్థాయికి ఎదిగిన డాక్టర్ జగదీశ్ ఆకస్మిక మరణంతో ఆయన స్వగ్రామం ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలం సంకువానిగుంటలో విషాద ఛాయలు అలుముకున్నాయి. 2010లో ఖమ్మంలోని మమత ఆస్పత్రిలో న్యూరో సర్జన్‌గా చేరిన ఆయన, ప్రస్తుతం వైద్య కళాశాలలో న్యూరో విభాగానికి చీఫ్‌గా (హెచ్‌వోడీ) పనిచేస్తున్నారు. ఇప్పటి వరకు ఆయన 7వేలకు పైగా న్యూరో ఆపరేషన్లు నిర్వహించినట్లు ఆస్పత్రి సిబ్బంది తెలిపారు. జగదీశ్ అంత్యక్రియలు సోమవారం సంకువానిగుంటలో జరగనున్నాయి.

# జనప్రవాహమైన ఖైరతాబాద్

## ఆదివారం ఒక్క రోజే 5లక్షల మంది భక్తుల రాక

ఖైరతాబాద్, సెప్టెంబరు 20 (వార్త వేదిక సూర్య):

ఎక్కడ చూసినా ఖైరతాబాద్ గణేషుడిని చూసేందుకు వచ్చిన జనసందోహమే. ఆదివారం తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు ఖైతరాబాద్ పరిసర ప్రాంతాలన్నీ జనప్రవాహాన్ని తలపించాయి. సుమారు 5 లక్షల మంది భక్తులు భారీ గణేషుడిని దర్శించుకున్నారని ఖైరతాబాద్ ఉత్సవ కమిటీ బాధ్యులు తెలిపారు. చాలా మంది దూరం నుంచే లంబోదరుడిని దర్శనం చేసుకుని వెళ్లిపోయారు. భక్తుల తాకిడితో లక్డీకాపూల్, ఎన్టీఆర్ మార్గ్, సైఫాబాద్, మాసబ్ ట్యాంక్ ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. వాహనాల రాకపోకలను సుగమం చేసేందుకు ట్రాఫిక్ పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. కాగా, మహాగణపతిని ఏఐసీసీ ఇన్‌చార్జి కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్‌తోపాటు పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.

# కాంగ్రెస్ చేతకాని పాలనతో ప్రజలు విసిగిపోయారు

(మొదటి పేజీ తరువాయి)



24 గంటల విద్యుత్ సరఫరా జరిగితే, ప్రస్తుతం రైతులకు 6 నుంచి 7 గంటల కరెంట్ మాత్రమే అందుతోందని హరీశ్‌రావు ఆరోపించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, తక్కువ వోల్టేజీ కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మోటార్లను పంచుకుని నీటిని పారించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలకు దమ్ముంటే రాత్రి సమయంలో ఆలేరు నియోజకవర్గంలోని ఏదైనా విద్యుత్ సబ్‌స్టేషన్ వద్దకు రావాలని సవాల్ చేశారు. రైతులకు కరెంట్ ఎందుకు సక్రమంగా అందడం లేదో బహిరంగ చర్చ ద్వారా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కృష్ణా నదిలో నీరు ఉన్నప్పటికీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో ఐదు పంపులకు రెండింటినే నడుపుతున్నారని ఆరోపించారు. ఏఎంఆర్, ఎస్ఎల్‌బీసీ పంపులను కూడా వెంటనే ప్రారంభించాలని కోరారు. పట్టిసీమ, వెలిగొండ, రాయలసీమ ఎత్తిపోతల పథకాల ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు నీరు వెళ్తున్నా తెలంగాణకు తగిన నీటి వాటా అందడం లేదని విమర్శించారు.

**ఎరువులు, రైతుబంధుపై ప్రభుత్వాన్ని నిలదీత**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఎకరాకు రూ.15 వేల చొప్పున ఇస్తామని హామీ ఇచ్చి, ఆ తర్వాత పరిమితంగా నిధులు విడుదల చేశారని విమర్శించారు. రైతు బీమా పథకాన్ని కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. కేసీఆర్ పాలనలో రైతులకు ఇంటివద్దకే యూరియా బస్తాలు అందేవని, ప్రస్తుతం ఎరువుల కోసం రైతులు క్యూలలో నిలబడుతున్నారని పేర్కొన్నారు. డీఏపీ ధర పెరిగిందని ఆరోపించారు. వడ్ల కొనుగోళ్లలో తరుగు పేరుతో రైతులకు నష్టం జరుగుతోందని, మిల్లర్లు, దళారుల వ్యవహారంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బొగ్గు కొరత పేరుతో యాదాద్రి, భద్రాద్రి, కొత్తగూడెం విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారని హరీశ్‌రావు ఆరోపించారు. కరెంట్ కోతలకు, సాగునీటి కొరతకు ఎల్‌నినోను సాకుగా చూపుతున్నారని విమర్శించారు. ఇది ప్రకృతి కారణంగా వచ్చిన కరువు కాదని, ప్రభుత్వ వైఫల్యం వల్ల ఏర్పడిన పరిస్థితి అని అన్నారు.

**22ఏ నిషేధిత జాబితాపై విమర్శలు**

మోటకొండూరు, ఆలేరు, భువనగిరి ప్రాంతాల్లో రైతులు, పేదలకు చెందిన భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చి వాటి విలువను తగ్గించారని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రజల భూముల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఫైళ్ల ఆమోదం, బిల్లుల చెల్లింపుల్లో కమిషన్లు వసూలు చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. ప్రభుత్వ అవినీతి ఆరోపణలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమని, ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని హరీశ్‌రావు విమర్శించారు. వృద్ధులకు నెలకు రూ.2,000 చొప్పున 33 నెలలకు రూ.66 వేల బకాయి ఉందని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500, గొర్రెల పంపిణీ, గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియా వంటి హామీలు అమలు కాలేదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరుతో విద్యార్థులకు ప్రకటించిన ఆర్థిక సాయం అందలేదని, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిలిచిపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రెండు లక్షల ఉద్యోగాల హామీని కూడా ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు, వైద్య పరికరాల కొరత ఉందని హరీశ్‌రావు ఆరోపించారు. కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో జాప్యం జరుగుతోందని అన్నారు.

**ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తాం**

రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో రెండో దశ, కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా కోసం ఎంపీలు ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని హరీశ్‌రావు సూచించారు. ఆరు గ్యారెంటీల అమలు కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని ప్రశ్నించాలని అన్నారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసినట్లు పేర్కొంటున్న వ్యాఖ్యలను హరీశ్‌రావు ఖండించారు. కేసీఆర్ పాలన కంటే మెరుగైన పాలన అందించగలిగితే రైతుబంధు, పింఛన్లు, 24 గంటల విద్యుత్ వంటి పథకాలను మరింత మెరుగ్గా అమలు చేయాలని సవాల్ చేశారు. యువత, విద్యార్థులు అక్రమ కేసులకు భయపడవద్దని, రైతులు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని హరీశ్‌రావు తెలిపారు. పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అన్యాయం చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

# కరవు పరిస్థితులకు గత ప్రభుత్వ వైఫల్యాలే కారణం

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (వార్త వేదిక సూర్య) :



మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాల్లో ఎల్‌నినో ప్రభావం తో వర్షాలు కురవక తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. దేవరకద్ర నియోజక వర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఎస్ఎల్‌బీసీతో పా టు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టులను గత పదేళ్లలో పూర్తి చేసి ఉంటే రైతులకు ఇంతటి ఇబ్బందులు ఎదురయ్యేవి కావని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు రైతుల పొలాల్లోకి వెళ్లి మొసలి కన్నీరు కారుస్తున్నారని మంత్రి విమర్శించారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేసింది బీఆర్ఎస్ నాయకులేనని ఆరోపించారు. ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తయ్యాయని చెబుతున్నప్పటికీ, నిధులు కేటాయించని విషయాన్ని ప్రజలు గుర్తించారని అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. జూరాల, నెట్టంపాడు ప్రాజెక్టులు ఎవరి హయాంలో పూర్తయ్యాయో ప్రజలకు తెలుసని అన్నారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు తరువాత ప్రారంభించిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు బయటపడ్డాయని వ్యాఖ్యానించారు. పాలమూరు ప్రాంతానికి నిధులు కేటాయించకుండా పదేళ్లపాటు పాలన సాగించిన కేసీఆర్‌కు గత ఎన్నికల్లో ప్రజలు తగిన సమాధానం చెప్పారని మంత్రి అన్నారు. మహబూబ్‌నగర్ ప్రజలు కేసీఆర్‌ను ఎంపీగా గెలిపించారని, పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పాలమూరు ప్రాంతానికి ఆయన ఏం చేశారని ప్రశ్నించారు. పాలమూరు ప్రజల మద్దతు లేకపోతే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేవారు కాదని వ్యాఖ్యానించారు. తెలంగాణపై భారం మోపి లక్షల కోట్ల రూపాయల అప్పులు చేశారని మంత్రి ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన పరిణామాలపై ప్రస్తుతం రాజకీయాలు మాట్లాడటం సరికాదని కేటీఆర్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు సంక్షేమం, ప్రజాసేవ తెలుసని, బీఆర్ఎస్ నాయకులకు దోపిడీ మాత్రమే తెలుసని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు అక్రమంగా వందల ఎకరాల భూములు సంపాదించారని విమర్శించారు.

# బీసీల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఐక్య పోరాటం అవసరం

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (వార్తా వేదిక సూర్య):

దేశవ్యాప్తంగా బీసీల హక్కుల సాధనకు ఐక్య పోరాటం అవసరమని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 2027లో నిర్వహించనున్న జనాభా లెక్కల్లో ఓబీసీలకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేసి కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బీసీల జనాభాను శాస్త్రీయంగా లెక్కించినప్పుడే వారికి జనాభా ప్రాతిపదికన న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించే అవకాశం ఉంటుందని తెలిపారు. బేగంపేటలోని హోటల్ టూరిజం ప్లాజాలో "ఓబీసీ జనాభా గణనపై కేంద్ర ప్రభుత్వ విధాన నిర్ణయాలు–ఓబీసీల తక్షణ బాధ్యతలు, భవిష్యత్ కార్యాచరణ" అంశంపై నిర్వహించిన జాతీయ ఓబీసీ సదస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, వివిధ ఓబీసీ సంఘాల నాయకులు, మేధావులు, ప్రతినిధులు, పలు రాష్ట్రాల నుంచి వచ్చిన బీసీ నేతలు హాజరయ్యారు. గతంలో ఎంపీగా ఉన్న సమయంలో పార్లమెంట్‌లోని ఓబీసీ ఫోరం ఆధ్వర్యంలో బీసీల సమస్యలపై పోరాడిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ప్రస్తుతం తెలంగాణలో బీసీల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర రాజకీయ పార్టీల నాయకులను కలుపుకొని ఐక్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. బీసీల సమస్యలపై దేశవ్యాప్తంగా ఉన్న నాయకులు, మేధావులను ఒకే వేదికపైకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్న జాజుల శ్రీనివాస్, ఆయన సహచరులకు ధన్యవాదాలు తెలిపారు.

**తెలంగాణలో కులగణన పూర్తి చేశాం**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్టేందుకు చర్యలు ప్రారంభించామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. నిపుణులు, మేధావులు, సంబంధిత వర్గాల అభిప్రాయాలను స్వీకరించి ప్రశ్నావళిని రూపొందించామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ వెళ్లి స్వీయ ప్రకటన ఆధారంగా సమాచారాన్ని సేకరించామని, ప్రతి 150 కుటుంబాలకు ఒక ప్రభుత్వ ఉద్యోగిని కేటాయించి కులగణన ప్రక్రియను పూర్తి చేశామని వివరించారు. కేబినెట్‌లో చర్చించిన అనంతరం శాసనసభలో తీర్మానం చేసి, రాజ్యాంగపరమైన ప్రక్రియలను పూర్తి చేసిన తరువాత గవర్నర్ ఆమోదంతో కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపించామని మంత్రి పేర్కొన్నారు. బీసీలకు రిజర్వేషన్లు, రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలంటే ఖచ్చితమైన అనుభవాధారిత గణాంకాలు అవసరమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కులగణన ద్వారా ఈ సమాచారాన్ని సేకరించిందని తెలిపారు. దేశంలో వివిధ వర్గాల జనాభా లెక్కలు నిర్వహిస్తున్నప్పటికీ బీసీల జనాభాను లెక్కించేందుకు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారో అర్థం కావడం లేదని మంత్రి వ్యాఖ్యానించారు. బీసీలు ఎంతమంది ఉన్నారో లెక్కించకుండా వారికి ఎంత వాటా ఇవ్వాలో ఎలా నిర్ణయిస్తామని ప్రశ్నించారు. కులగణన కేవలం జనాభా లెక్కల ప్రక్రియ కాదని, సామాజిక న్యాయానికి పునాది అని స్పష్టం చేశారు.

**రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని పునఃపరిశీలించాలి**

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. అయితే బీసీలకు వారి జనాభా ప్రాతిపదికన న్యాయం జరిగే విషయంలో 50 శాతం రిజర్వేషన్ పరిమితి అడ్డంకిగా మారకూడదన్నారు. బీసీల జనాభా, సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన సమగ్ర గణాంకాల ఆధారంగా రిజర్వేషన్లపై నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బీసీల హక్కుల కోసం దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి ఒకే స్వరం వినిపించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఇది ఒక రాజకీయ పార్టీకి సంబంధించిన అంశం కాదని, దేశంలోని బీసీల హక్కులకు సంబంధించిన విషయమని అన్నారు. తెలంగాణలో కులగణన పూర్తి చేసి దేశానికి ఒక మార్గాన్ని చూపించామని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. 2027 జనాభా లెక్కల్లో ఓబీసీ కాలమ్ చేర్చడంతో పాటు బీసీల జనాభాను శాస్త్రీయంగా లెక్కించి, జనాభాకు అనుగుణంగా న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

# మాస్కోపై డ్రోన్లతో దండెత్తిన ఉక్రెయిన్

(మొదటి పేజీ తరువాయి)

అతిపెద్ద డ్రోన్ దాడిగా రష్యా అధికారులు పేర్కొంటున్నారు. కొన్ని డ్రోన్లను నిలువరించలేకపోవడంతో మాస్కోలోని ఓ ప్రధాన చమురు శుద్ధి కర్మాగారం అగ్ని ప్రమాదానికి గురై ధ్వంసమైంది. అలాగే అక్కడి ఓ నివాస భవనం, పలు గోదాములకు మంటలంటుకున్నాయి. మాస్కోలోని పలు ప్రధాన విమానాశ్రయాలు తాత్కాలికంగా మూతపడ్డాయి. పార్లమెంట్ ఎన్నికలకు అంతరాయం కలిగించే లక్ష్యంతోనే శత్రుదేశం ఈ దాడికి పాల్పడిందని.. అయినా వారు సఫలం కాలేదని మాస్కో మేయర్ సెర్గీ సోబ్యానిన్ అన్నారు.ఇటు ఉక్రెయిన్‌పై రష్యా ప్రతీకార దాడులకు దిగింది. కీవ్, సుమీ ప్రాంతాల్లో చేసి న దాడుల్లో ముగ్గురు పిల్లలు సహా 8 మంది మృతి చెందినట్లు ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. కాగా, రష్యాలోని కీలక చమురు శుద్ధి కర్మాగారం, ఓ లాజిస్టిక్ సైట్‌ను ధ్వంసం చేశా మని.. యుద్ధ యంత్రాంగాన్ని నడిపించే ఇవి కోట్లాది డాలర్ల విలువైనవని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. దాడులకు డ్రోన్లతో పాటు స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఫ్లెమింగో, పాలియానిట్సియా క్షిపణులను ప్రయోగించామని తెలిపారు. ఇకనైనా మాస్కో యుద్ధాన్ని ముగించి.. శాంతిని ఎంచుకోవాలని కోరుతున్నామన్నారు.

# మాదకద్రవ్యాల రహిత సమాజంతోనే వికసిత భారత్ సాధ్యం

మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా గుర్తించి పనిచేయాలని పిలుపునిచ్చారు. అక్షరస్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ నెక్లెస్ రోడ్ సైకిల్ స్టేషన్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు 'నశా ముక్త్ భారత్ సైక్లింగ్ రైడ్' నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. కె. లక్ష్మణ్ జెండా ఊపి సైకిల్ రైడ్‌ను ప్రారంభించారు. అనంతరం సైక్లిస్టులతో కలిసి స్వయంగా రైడ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డా. కె. లక్ష్మణ్ మాట్లాడుతూ.. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, యువతను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ మాఫియా విస్తరిస్తుండటం ఆందోళనకరమని అన్నారు. మాదకద్రవ్యాల వ్యసనంతో అనేక పేద, మధ్యతరగతి కుటుంబాలు ఛిన్నాభిన్నమవుతున్నాయని పేర్కొన్నారు. భావితరాలను మత్తు పదార్థాల ప్రభావం నుంచి రక్షించి, ఆరోగ్యకరమైన జీవన విధానం వైపు నడిపించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రజలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు సమష్టిగా కృషి చేయాలని సూచించారు.

**నార్కో టెర్రరిజంపై కేంద్రం కఠిన చర్యలు**

భారత ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసి దేశ ప్రగతిని అడ్డుకునేందుకు కొన్ని పొరుగు దేశాలు డ్రగ్స్ స్మగ్లింగ్, నార్కో టెర్రరిజాన్ని ప్రోత్సహిస్తున్నాయని లక్ష్మణ్ ఆరోపించారు. మాదకద్రవ్యాల ద్వారా సమకూరే అక్రమ సొమ్మును దేశ వ్యతిరేక, ఉగ్రవాద కార్యకలాపాలకు వినియోగిస్తున్నారని అన్నారు. ఈ నెట్‌వర్క్‌లను కూలదోసేందుకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కఠిన వైఖరితో పనిచేస్తోందని తెలిపారు. డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోవడంతో పాటు వాటి ద్వారా సమకూరే ఆర్థిక వనరులను నిరోధించడంపై దృష్టి సారించిందని పేర్కొన్నారు.

**2029 నాటికి డ్రగ్స్ రహిత భారత్ లక్ష్యం**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించిన కార్యాచరణకు అనుగుణంగా 2029 నాటికి దేశాన్ని మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం నాలుగంచెల వ్యూహాన్ని అమలు చేస్తోందని డా. లక్ష్మణ్ వివరించారు. ఇందులో భాగంగా ఇంటెలిజెన్స్ ఆధారిత కఠిన ఆపరేషన్లు, సింథటిక్ డ్రగ్స్ మూలాలపై దాడులు, మాదకద్రవ్యాల డిమాండ్ తగ్గింపు, వ్యసన విముక్తి కేంద్రాల విస్తరణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే దర్యాప్తు సంస్థల మధ్య సమన్వయాన్ని పెంచడం, వాటి సామర్థ్యాలను బలోపేతం చేయడం ద్వారా డ్రగ్స్ మాఫియాపై చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.

# భూ దందాలు, శాంతిభద్రతలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (వార్త వేదిక సూర్య):

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భూ దందాలు, శాంతిభద్రతల సమస్యలు పెరిగిపోయాయని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో కల్వకుర్తి శ్రీనివాస్‌యాదవ్, సాయితేజ, రాజు, మహేశ్వరం బాధిత రైతు నరేష్ పాల్గొన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్, బీజేపీలకు చెరో ఎనిమిది ఎంపీ స్థానాలు ఇచ్చారని, ప్రజా సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావించాల్సిన బాధ్యత ఎంపీలపై ఉందని ప్రవీణ్‌కుమార్ అన్నారు. అయితే కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్ తదితరులు ప్రైవేటు వ్యక్తుల ఆస్తుల వద్దకు వెళ్లి దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు ముందుగానే ప్రకటించి వెళ్తున్నప్పటికీ డీజీపీ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎంపీలు చేయాల్సిన పని ఇదేనా అని నిలదీశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై దాడి చేసేందుకు అరికెపూడి గాంధీ అనే ఎమ్మెల్యే పోలీసుల సహాయంతో వెళ్లారని ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. హరీశ్‌రావు పొలాల వద్దకు పోలీసు బందోబస్తుతో కాంగ్రెస్ నాయకులను పంపించారని అన్నారు. ముఖ్యమంత్రి ప్రైవేటు ఆస్తుల వద్దకు ఎవరైనా వెళ్తే ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తుందా అని ప్రశ్నించారు. ప్రజలు అధికార పీఠంపై కూర్చోబెట్టింది ఇందుకోసమేనా అని నిలదీశారు.

**రాష్ట్రంలో భూ దందాలు జరుగుతున్నాయంటూ ఆరోపణలు**

తెలంగాణలో భూ దందాలు కొనసాగుతున్నాయని ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి భూ వ్యవహారాల్లో అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి ప్రాతినిధ్యం వహిస్తున్న గద్వాల ప్రాంతంలో కులాంతర వివాహం చేసుకున్నందుకు దళిత కుటుంబంపై దాడి జరిగిందని పేర్కొన్నారు. తుమ్మలూరులో రూ.300 కోట్ల విలువైన భూమిని అధికార పార్టీ ఎమ్మెల్యే కబ్జా చేశారని ఆరోపించిన ఆయన.. దీనిపై బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని తెలిపారు. తుమ్మలూరుకు వెళ్లి బాధితులకు అండగా నిలుస్తామని చెప్పారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





రంగారెడ్డి

# మట్టి గణపతినే పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



## ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి.

## లేనిన్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజారెడ్డి, మాజీ అధ్యక్షుడు తారా సింగ్.



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 20 (వార్త వేదిక సూర్య) :

ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని, లెనిన్ నగర్ గల్లీ రోడ్ నెంబర్ 4 ఏ బ్లాక్ పవనపుత్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గత మూడు సంవత్సరాలుగా కాలనీలోని కుటుంబాలు కలిసికట్టుగా వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి, ప్రతి ఏడాది సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలను నిర్వహించడం విశేషంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా పవనపుత్ర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ, కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి, లెనిన్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజారెడ్డి, జనరల్ సెక్రెటరీ సాయిలు, మాజీ అధ్యక్షుడు తారా సింగ్, మాజీ వార్డ్ మెంబర్ శ్రీనివాస్, ఆదినారాయణ ముఖ్య అతిథులుగా హాజరై భారీ గణపతి మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పవనపుత్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో వారిని ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ “మట్టి గణపతినే పూజిద్దాం.. రంగుల విగ్రహాలను వద్దనుకుందాం” అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణానికి మేలు చేయడంతో పాటు నీటి కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత**

వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా నీటి వనరులు కలుషితం కాకుండా చూడటం ఎంతో ముఖ్యమని వారు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యం, నీటిలోని జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు సహజసిద్ధమైన మట్టి విగ్రహాలనే ప్రోత్సహించాలని అన్నారు.“మన సంప్రదాయం.. మన బాధ్యత” అనే ఆలోచనతో పండుగలను నిర్వహిస్తే భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా పెద్దపీట వేసినట్లవుతుందని తెలిపారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతి, పరిశుభ్రమైన నీటి వనరులను అందించాలంటే ప్రతి ఒక్కరూ పర్యావరణహిత పద్ధతులను పాటించాలని కోరారు. వినాయకుడిని ప్రతిష్ఠించి వేడుకలు నిర్వహిస్తుండటం కాలనీవాసుల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తోంది. కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా కాలనీవాసులు ఒక కుటుంబంలా కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కమిటీ రూపొందించిన భక్తి షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజూ నిత్య పూజలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పిస్తున్నారు. చిన్నారులు, మహిళలు, యువత, పెద్దలు ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొంటూ గణనాథుడి ఆశీస్సులు పొందుతున్నారు. పండుగ సందర్భంగా కాలనీలో భక్తి వాతావరణం నెలకొనగా, ప్రతిరోజూ నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళు_న్న కమిటీ ప్రయత్నాలను కాలనీవాసులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సొంటి రెడ్డి దామోదర్ రెడ్డి, ఆవుల యాకూబ్ రెడ్డి, వినుకొండ శరత్, ముత్తోజు రాజు, కోడె బోయిన దుర్గాప్రసాద్, కొండయ్య, మహమ్మద్ బలిక్, సొంటి రెడ్డి నరేందర్ రెడ్డి, సొంటి రెడ్డి నవీన్, సొంటి రెడ్డి హరీష్, సతీష్ గుప్తా, కుల్ల రాజు, నంది మాల రాజేష్ కుమార్, సాయిని లింగం, గోల్డ్ షాప్ జగన్, శంకర్ రెడ్డి, గురు చరణ్, కటు కోజు జ్ఞానేశ్వర్, వాసం శ్రావణ్ కుమార్, నరసింహా, ముత్తోజు ఆదిత్య, శివ కృష్ణ తదితరులు పాల్గొని విఘ్నేశ్వరుడి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# బాలానగర్ గణనాథుడి సేవలో హీరో మంచు మనోజ్



## వినాయకనగర్‌లో అభిమానుల కోలాహలం!

బాలానగర్, సెప్టెంబర్ 20 (వార్త వేదిక సూర్య) :

వినాయక చవితి పండగను పురస్కరించుకుని టాలీవుడ్ స్టార్ హీరో మంచు మనోజ్ భక్తిశ్రద్ధలతో విగ్నేశ్వరుడిని దర్శించుకున్నారు. బాలానగర్ పరిధిలోని వినాయకనగర్‌లో వెలసిన గణనాథుడి వద్దకు చేరుకున్న ఆయన, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తన మొక్కులు చెల్లించుకున్నారు.

యువ హీరో మనోజ్ రాకతో వినాయకనగర్‌లో పండుగ వాతావరణం నెలకొంది. తమ అభిమాన నటుడిని నేరుగా చూసేందుకు యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో అక్కడికి తరలివచ్చారు. పూజా కార్యక్రమాల అనంతరం ఉత్సవ నిర్వాహకులు, స్థానిక భక్తులతో కలిసి మనోజ్ కాసేపు సమయాన్ని గడిపారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు, అభిమానులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

మంచు మనోజ్ పర్యటన సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మనోజ్ మాట్లాడుతూ “తెలుగు ప్రజలందరూ ఈ వినాయక చవితి పండుగను భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి” అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నవీన్ ఫాన్స్ అధినేత జి. నవీన్‌కుమార్ కుటుంబ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు కె. రాజు గౌడ్, ఆర్. సతీష్, ఆశిష్, ఆకుల నరేందర్, వేణు గోపాల్, రాము ముదిరాజ్, రిషి యాదవ్, ప్రభారెడ్డి, వినాయకనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాశం శ్రీనివాస్, సతీష్, గిరి, పెద్ద సంఖ్యలో స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణదాతలు అవ్వండి

## పద్మావతి ప్లాజాలో ఉచిత రక్తదాన శిబిరం

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 20 (వార్త వేదిక సూర్య):



రక్తదానం ప్రాణదానంతో సమానమనే సందేశంతో కూకట్‌పల్లి కేపీహెచ్‌బీలోని పద్మావతి ప్లాజాలో వినాయక నవరాత్రుల సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన పద్మావతి ప్లాజా నిర్వాహకులను తలసీమియా ఒ సికిల్ సెల్ సొసైటీ, హైదరాబాద్ ప్రతినిధులు అభినందిస్తూ స్మారక పురస్కారాన్ని అందజేశారు. రక్తదానం ద్వారా ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉంటుందని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. సేఫ్ బ్లడ్ ఫర్ అల్ అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా రక్తదానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శివకృష్ణ--న్యూ వెంకటేశ్వర మొబైల్స్, రాఘవ--రవిచంద్ర మొబైల్స్, భాస్కర్--భాస్కర్ మొబైల్స్, వెంకట్‌రెడ్డి--ఏ.జె. మొబైల్స్, ప్రసాద్--ప్రసాద్ మొబైల్ ఫిక్సర్, జొన్నాద సతీష్, రాజేష్ బాంబే డైయింగ్ ,తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా జిఎంఆర్ కాలనీ గణేష్ శోభాయాత్ర

సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 20:



గడ్డపోతారం మున్సిపాలిటీ కాజిపల్లి జీఎంఆర్ కాలనీలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఆదివారం భక్తిశ్రద్ధలతో నిమజ్జన శోభాయాత్ర నిర్వహించి, మాధవానికుంటలో గణనాథుడిని నిమజ్జనం చేశారు. నిమజ్జనానికి ముందు నిర్వహించిన లడ్డూ వేలంలో స్థానిక భక్తుడు లడ్డూను దక్కించుకున్నారు. శోభాయాత్రలో భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జర్నలిస్టులు శేఖర్ గౌడ్, వీరేశం గౌడ్, ప్రదీప్ రాజ్, నాగభూషణం, సురేష్, మహేందర్ గౌడ్ తదితరులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మారుతి యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

సికింద్రాబాద్, సెప్టెంబర్ 20(వార్త వేదిక సూర్య)



గణేష్ నవరాత్రుల ఉత్సవాలు పురస్కరించుకొని బౌద్ధనగర్ డివిజన్ మారుతి యూత్ అసోసియేషన్ ఆర్గనైజర్ కర్నాటి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికి ఆ యొక్క గణనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ మంద జగన్, గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కత్తుల సుదర్శన్ గారు జిఎస్ కల్లేపల్లి రాజు బిజెపి మహంకాళి జిల్లా జనరల్ సెక్రెటరీ మేకల సారంగపాణి బిజెపి శ్యాంసుందర్ గంగపుత్ర మద్దెర్ల కిరణ్ సీనియర్ సికింద్రాబాద్ ఇన్చార్జ్ రిపోర్టర్ మేకల కీర్తి అర్షకిరణ్ బొమ్మ నరేందర్ గోలి జనార్ధన్ నాగరాజు రవి గంజి సురేష్ శెట్టి శ్రీనివాస్ రాజేందర్ రెడ్డి సాయి శరన్ గంగపుత్ర చింతకింది మల్లేష్, ఒగ్గు శ్రీధర్ తిరుమల రవి, తిరుమల సంతోష్, దిండిగల్ శ్రీకాంత్, తౌటం సతీష్, చింతకింది సాయి కిరణ్ కరుణాకర్, మధు, శెట్టి సాయి, కృష్ణ, మనోజ్, సాయి కిరణ్, ఆదిత్య, నిఖిల్, అఖిల్, అవినాష్, శ్యామలశివకుమార్, బంటి, రోహిత్, శ్రీనాథ్, శ్రీకాంత్, ఆమంచ బ్రహ్మ సాయి, కందకట్ల రోహిత్, సంతోష్, దీపక్, పులి శివకుమార్, ఆశిష్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపలను సందర్శించిన మాజీ కార్పొరేటర్ - కంది శైలజ

సికింద్రాబాద్, సెప్టెంబర్ 20(వార్త వేదిక సూర్య)



గణేష్ నవరాత్రులు ఉత్సవాలు పురస్కరించుకొని మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ నివాసంలో అశోక్ యువజన సంఘం తాకర బస్తి అధ్వర్యంలో నిర్వహించిన గణేష్ మండపలను ఆదివారం బౌద్ధనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కంది శైలజ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు తీగుళ్ళ త్రినేత్ర గౌడ్, మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, పాక మూర్తి, శంకర్, రమణ, పురుషోత్తం, సుజాత, నందిత, సుకుమారి, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 20 (వార్త వేదిక సూర్య) :

శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని “పలు గణేష్ మండపల” కమిటీ సభ్యులు, కాలనీవాసుల ఆహ్వానంమేరకు “ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు” పట్వారీ శశిధర్ గణేష్ ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో, అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక డివిజన్ సీనియర్ నాయకులు, కాలనీ పెద్దలు, భక్తులతో కలిసి గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని, ఆశీర్వాదాలు పొందారు. అనంతరం వారు నిర్వహించిన “అన్నదాన” కార్యక్రమంలో పాల్గొన పట్వారీ శశిధర్ భక్తులకు, స్థానిక ప్రజలకు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు, కమిటీ సభ్యులు, యువ నాయకులు, కాలనీవాసులు, మహిళలు, భక్తులు, టీం పట్వారీ, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గణపతి హోమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటి మంత్రి శ్రీధర్ బాబు

మంథని, సెప్టెంబర్ -20
( వార్త వేదిక సూర్య )



మంథని మున్సిపల్ రావుల చెరువుకట్టలోని హనుమాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద గణపతి హోమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...

మా నియోజకవర్గ ప్రజలందరికీ, పెద్దపల్లి భూపాలపల్లి జిల్లా వాసులందరికీ అలానే రాష్ట్ర ప్రజలందరీ శుభాకాంక్షలు తెలియజేస్తు ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని వారు కోరిన కోరికలు విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు అనుకున్న పనులన్నీ సజావుగా జరిగేలా ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని అందరూ బాగుండాలి అందులో మేముండాలి అని కోరుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ప్రజా సంకల్పంతో ముందుకెళ్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం మన ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను తీసుకెళ్తూ ముందుకు నడిపిస్తున్నాం.

ఈరోజు సంక్షేమంతో పాటు అభివృద్ధిని ఈ ప్రయత్న భాగంలోనే మొన్న ఈ మధ్య ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సింగరేణి ప్రాంతంలో ఉన్నటువంటి చాలా సంవత్సరాలుగా సింగరేణి ప్రాంతంలో స్థిర నివాసం ఏర్పరచుకున్న వారందరికీ పట్టాలను ఆ రోజు కాంగ్రెస్ పార్టీ హయాంలో రాజశేఖర్ రెడ్డి చాలామందికి రేగులరైజేషన్ చేయడం జరిగింది. ఈ ప్రాంతానికి సంబంధించి ప్రత్యేకంగా మా ప్రాంతం గోదావరిఖని మంచిర్యాల్, మందమర్రి గాని అదేవిధంగా కొత్తగూడెం గాని ఇల్లందు గాని ఇంకా మిగిలిపోయిన సింగరేణి స్థలాల సంబంధించి మరియు ఒక కమిటీ ఏర్పాటు చేసుకొని వెనివెంటనే వారికి పట్టాలు చేయాలని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆదేశించడం జరిగింది. వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్న ఇంకా కూడా సింగరేణి కార్మికులకు గాని ఈరోజు గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి కార్యక్రమం ఎక్కడ కూడా విఘ్నం కలగకుండా పేదవాడి ఇల్లు పూర్తి స్థాయిలో పూర్తి చేసుకునే విధంగా సొంత ఇంటి కల నెరవేర్చుకునే సంకల్పంతో మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అదే విధంగా పేదవారికి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని ఆ గణేశుని ఆశీస్సులు కోరుతూ లోకకల్యాణం గురించి రాష్ట్ర కల్యాణం గురించి ఈ ప్రాంత ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 123
సోమవారం
21 సెప్టెంబర్ 2026

# మంత్రి శ్రీధర్‌బాబును సత్కరించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు



ముత్తారం, సెప్టెంబర్-20 ( వార్త వేదిక సూర్య ):

గ్రామీణ విద్యారంగ రూపురేఖలను సమూలంగా మార్చే దిశగా రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చూపిన దార్శనికత ముత్తారం గడ్డపై విశేష ఫలితాలనిచ్చింది. దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్దేశించిన 26 అత్యాధునిక సుకన్య సాంకేతిక ప్రయోగశాలల జాబితాలో తెలంగాణ రాష్ట్రం నుంచి పెద్దపల్లి జిల్లా దర్యాపూర్ తెలంగాణ ఆదర్శ పాఠశాల ఏకైక విద్యాసంస్థగా ఎంపికై చరిత్ర సృష్టించింది. దేశ అత్యున్నత విధాన రూపకల్పన సంస్థ నీతి ఆయోగ్ సైతం ఈ ప్రతిపాదనకు అధికారిక ఆమోద ముద్ర వేయడంతో గ్రామీణ విద్యార్థులకు వైమానిక, సాంకేతిక రంగాలలో అపార అవకాశాలు దక్కనున్నాయి.

ఈ విద్యా విప్లవానికి సంపూర్ణ సహాయ సహకారాలు అందించడంతో పాటు విద్యార్థుల ప్రయాణ సౌలభ్యం కోసం గోదావరిఖని డిపో నుంచి నేరుగా పాఠశాలకు ప్రత్యేక బస్సు సేవలను పునరుద్ధరించినందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు చాటుకున్నారు. ఆదివారం మంత్రి శ్రీధర్‌బాబును ఆయన నివాసంలో ఆదర్శ పాఠశాల ప్రధానాచార్యుడు డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. బడిని సందర్శించి విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలని కోరగా మంత్రి పూర్తి సంసిద్ధత వ్యక్తం చేశారు. ప్రభుత్వ బడులను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దే సంకల్పంతో సాధించిన ఈ విజయం పట్ల జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా విద్యాశాఖాధికారి శారద, విద్యా విభాగ సమన్వయకర్త డాక్టర్ పి.ఎం. షేక్, మండల విద్యాశాఖాధికారి నలుమాసు హరిప్రసాద్, గ్రామ సర్పంచ్ రాపెల్లి రాజయ్య హర్షం వ్యక్తం చేశారు.



# నల్లగొండ



## శ్రీ గణనాధుని దర్శనం -- ప్రత్యేక పూజలు

దేవకొండ సెప్టెంబర్ 20 (వార్తా వేదిక సూర్య ):-

దేవరకొండ టౌన్ 12 వార్డు లో కొలువైన శ్రీ గణనాధుని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వద్త్య రమేష్ నాయక్ బి ఆర్ ఎస్ పార్టీ దేవరకొండ నాయకులు నీలా రవి కుమార్అనంతరం వద్త్య రమేష్ నాయక్ గారిని గణనాధుని ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారుఈ కార్యక్రమంలో తదితరులు, ప్రజలు పాల్గొన్నారు శ్రీ గణనాధుని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటున్నాము.

**చందంపేట మండలం చిట్యాల గ్రామంలో**

చందంపేట మండలం చిత్రియాల గ్రామ పంచాయతీ లో కొలువైన శ్రీ గణనాధునికి దర్శించుకోవాల్సిందిగా బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వద్త్య రమేష్ గారినీ మర్యాద పూర్వకంగా ఆహ్వానించిన కమిటీ సభ్యులు

బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వద్త్య రమేష్ గారి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబోతున్నారు

**పెద్ద అడిసర్లపల్లి గణేష్ ఉత్సవ సమితి కి 10,000 విరాళం**

పెద్ద అడిసర్లపల్లి మండలం కేంద్రం కు చెందిన గణేష్ ఉత్సవ సమితి సభ్యులు నేడు బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వద్త్య రమేష్ గారికి వారి నివాసం దేవరకొండ లో కలిసి శాలువాతో సత్కరించారు

అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులకు 10,000 విరాళం అందజేశారు

ఈ కార్యక్రమంలో ఘనపురం శంకర్, అజ్మాపురం మాజీ సర్పంచ్ రామకృష్ణ ఉత్సవ కమిటీ సభ్యులు పేర్ల రవి , కోటేష్ , మణిపాల్ , అనిల్ , సంకటి రాంబాబు , అజయ్, మదన్ , నరేష్ , అన్వేష్ , రాంబాబు ప్రవీణ్ అనిల్ , తదితరులు ఉన్నారు

## చిన్నారిని ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ సెప్టెంబర్ 20 (వార్తా వేదిక సూర్య):-



చందంపేట మండలంలోని పోలేపల్లి గేట్ వద్ద గల ఫంక్షన్ హాల్‌లో ముర్పునుంతల గ్రామానికి చెందిన వీరారెడ్డి గారి మనవరాలు, శ్యామ్ రెడ్డి కుమార్తె చిన్నారి వామిక రెడ్డ మొదటి పుట్టినరోజు వేడుకలకు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ హాజరై చిన్నారి వామిక రెడ్డిని ఆశీర్వదించారు. చిన్నారి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్,రెటీనేని ముత్యపు రావు, రమావత్ మోహన్ కృష్ణ,తదితరులు పాల్గొన్నారు

## వినాయకుని దర్శించుకున్న దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ సెప్టెంబర్ 20 ( వార్తా వేదిక సూర్య):-



దేవరకొండ పట్టణంలోని 18వ వార్డులో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడిని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తిభావంతో పాటు సేవా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని, గణనాథుని ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్, స్థానిక కౌన్సిలర్ విరమోని అంజి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు - భక్తుల ఆధ్యాత్మిక సందడి బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 20(వార్త వేదిక సూర్య)

గణేష్ ఉత్సవాల్లో భాగంగా మారుతి యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ నాయకులు, మాజీ వార్డు మెంబర్, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ..గణపతి బప్పా మోరియా నినాదాలతో పరిసర ప్రాంతం మార్మోగింది. పెద్ద సంఖ్యలో భక్తులు గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

కాటారం, సెప్టెంబర్ -20 ( వార్త వేదిక సూర్య )



హైదరాబాద్ నేరేడ్ మెట్ లో మంథని నియోజకవర్గం కాటారం మండలం గూడూరు గ్రామానికి చెందిన దుర్కి స్వప్న - కుమార్ దంపతుల పుత్రిక అన్విక నూతన వస్త్రాలంకరణ మహోత్సవం లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.

## పెద్ద అడిసర్లపల్లి గణేష్ ఉత్సవ సమితి కి 10,000 విరాళం ప్రకటించిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్

దేవరకొండ సెప్టెంబర్ 20 ( వార్త వేదిక సూర్య ):-



పెద్ద అడిసర్లపల్లి మండలం కేంద్రం కు చెందిన గణేష్ ఉత్సవ సమితి సభ్యులు నేడు బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ గారికి వారి నివాసం లో కలిసి శాలువాతో సత్కరించారు ఉత్సవ కమిటీ సభ్యులు అనంతరం రేపు జరిగే మహా వినాయకుడి పూజ కి ఆహ్వానం పలికారు అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులకు 10,000 విరాళం ప్రకటించారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పేర్ల రవి , కోటేష్ మణిపాల్ అనిల్ , సంకటి రాంబాబు అజయ్, మదన్ నరేష్ అన్వేష్ రాంబాబు , ప్రవీణ్ అనిల్ , తదితరులు ఉన్నారు

# ఇద్దమ్మ తల్లి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలి



**--దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ సెప్టెంబర్ 20 ( వార్తా వేదిక సూర్య):-



ప్రతి ఒక్కరూ ఇద్దమ్మ తల్లి అనుగ్రహం పొందాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం పీఏపల్లి మండలం వద్దిపట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఇద్దమ్మ తల్లి దేవాలయంలో రమావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని అన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు.వద్దిపట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన అమ్మవారి దేవాలయ ప్రాంగణం నిత్యం ఆధ్యాత్మిక శోభతో విలసిల్లాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలందరికీ ఇద్దమ్మ తల్లి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేతావత్ భీల్యా నాయక్, నేనావత్ కిషన్ నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి,స్థానిక సర్పంచ్ రైనబోయిన శ్రీను,రెటీనేని ముత్యపు రావు,మాజీ మండల ప్రధాన కార్యదర్శి పరమేష్, గుడిపల్లి సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి,దుగ్యాల సర్పంచ్ నగేష్, పడమటితండ సర్పంచ్ రమావత్ కిషన్ నాయక్,అర్వపల్లి నర్సింహ,మద సుధాకర్ గౌడ్,బొడ్డుపల్లి మహేందర్,గోలి గిరి,శ్రీను నాయక్, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విఘ్నేశ్వరుడి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలి



**-- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ సెప్టెంబర్ 20 (వార్తా వేదిక సూర్య):-

విఘ్నేశ్వరుడి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలి అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం గుడిపల్లి మండలం ఘనపురం గ్రామంలోని బృందావనం కాలనీ యూత్ మరియు కమ్యూనిటీ హాల్‌లో కొలువుదీరిన మహా గణేశుడిని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.. విఘ్నాలను తొలగించి విజయా లను అందించే విఘ్నేశ్వరుడి అనుగ్రహం ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని, రైతులు, యువత, అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలని కోరుకున్నారు.అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్, నేనావత్ కిషన్ నాయక్, ఉమ్మడి మండల పార్టీ అధ్యక్షులు వల్లపు రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రెటీనేని ముత్యపు రావు, సర్పంచులు కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఆడెపు నగేష్, రైనబోయిన శ్రీను, రమావత్ కిషన్ నాయక్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి, మాజీ స్థానిక సర్పంచ్ తోటకూరి పరమేష్, మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి నర్సింహ, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మునగాల అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి, బొడ్డుపల్లి మహేందర్, గోలి గిరి, మద సుధాకర్, రమావత్ శ్రీను, విరమోని అంజి గౌడ్, పొట్ట మురళి, వెంకన్న, కస్తూరి యాదయ్య, నేనావత్ నాగార్జున నాయక్, కొండల్, నాగరాజు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు





# నాగర్‌కర్నూల్

## తెలంగాణ జర్నలిస్టుల జేఏసీ జిల్లా అధ్యక్షుల నియామకం

హైదరాబాద్, సెప్టెంబర్ 20, వార్త వేదిక సూర్య



తెలంగాణ జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ (టీజేజేఏసీ)లో పలువురిని జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్ ఈ నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బుంగ చాందిని తెలిపారు. నూతనంగా నియమితులైన జిల్లా అధ్యక్షులు తమ హోదాలో తక్షణమే అధికారిక బాధ్యతలు చేపట్టాలని ఆమె కోరారు. జేఏసీ నియమ నిబంధనలను పాటిస్తూ, క్రమశిక్షణతో పనిచేయడంతో పాటు సంస్థ చేపట్టే తదుపరి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.

జిల్లా అధ్యక్షులుగా నియమితులైన వారికి ఈ సందర్భంగా జేఏసీ నాయకులు, సభ్యులు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## మెగా జాబ్ మేళా విజయవంతానికి కృషి చేసిన కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కృతజ్ఞతలు

కోదాడ, సెప్టెంబర్ 20, వార్త వేదిక సూర్య



కోదాడలోని సీసీ రెడ్డి కాన్వెంట్ ప్రాంగణంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతం కావడానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కమిటీల బాధ్యులకు కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

జాబ్ మేళా విజయవంతంలో కీలక పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా, బ్లాక్, మండల, పట్టణ, గ్రామ, వార్డు అధ్యక్షులు, ఆయా కమిటీల బాధ్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, గ్రాజూ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల బాధ్యులు, మహిళా, యువజన, చీఖ× కమిటీ సభ్యులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, శ్రేయోభిలాషులు, మిత్రులు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ మెగా జాబ్ మేళాకు సహకరించి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరి సహకారం అభినందనీయమని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పేర్కొన్నారు.

## నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 20 (వార్తా వేదిక సూర్య )



తెలంగాణ పోలీస్ నియామక ప్రిలిమినరీ పరీక్షల్లో ఈ.డబ్ల్యూ.ఎస్ రిజర్వేషన్లు వర్తింపచేయాలని, అదేవిధంగా కట్ ఆఫ్ మార్కులు 50 గా నిర్ణయించాలని రాష్ట్ర శాసనసభలో ప్రస్తావించినందుకుగాను నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి కి రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షులు ఏమిరెడ్డి నర్సిరెడ్డి రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నల్లగొండ రెడ్డి జాగృతి జిల్లా పక్షాన ఆదివారం నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్లో ఎమ్మెల్యే కూశీదూరు జై వీర్ రెడ్డి చిత్ర పటానికి కి పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి మహిళా అధ్యక్షురాలు జినుగు జ్యోతి రెడ్డి,

జిల్లా ఉపాధ్యక్షులు రేగట్టే శ్రీనివాస్ రెడ్డి,

టౌన్ అధ్యక్షులు మారెడ్డి వెంకట్ రెడ్డి, మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల విజయ రెడ్డి, నల్గొండ టౌన్ మహిళా సభ్యురాలు ఏన్ రెడ్డి జ్యోతి రెడ్డి, కృష్ణారెడ్డి, మెండు వెంకటరెడ్డి మహిళా కోశాధికారి అరుణారెడ్డి, సోమిడి కరుణాకర్ రెడ్డి, స్టూడెంట్స్ శ్రీకాంత్ రెడ్డి, నితిన్ రెడ్డి, అక్షిత్ రెడ్డి, వినయ్ రెడ్డి, సాయి రెడ్డి, అధ్యాయ్త్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి



### పాలడుగు నాగార్జున సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

### నల్లగొండలో జరిగే బహిరంగ సభకు వేలాదిగా రైతులు తరలిరావాలి

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 20 (వార్తా వేదిక సూర్య )

రైతు సంఘం జాతీయ మహాసభలను నవంబర్ 15 నుంచి 20వ తేదీ వరకు నల్లగొండలో నిర్వహిస్తున్న సందర్భంగా, మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ నల్లగొండ మండలం చందనపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ మహాసభలకు రైతులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని, రైతుల మోటార్లకు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేస్తామనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సమగ్రంగా ఉపయోగపడే విధంగా పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని కోరారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో విద్యుత్ కోతల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి వ్యవసాయ అవసరాలకు సరిపడా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని అన్నారు. వ్యవసాయ రంగానికి అవసరమైన విద్యుత్, సాగునీరు, పంటలకు గిట్టుబాటు ధర వంటి అంశాలపై ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నల్లగొండలోని ఎన్జీ కాలేజీలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు వేలాదిగా రైతులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. రైతాంగ సమస్యలను జాతీయ స్థాయిలో చర్చించి, వాటి పరిష్కారం కోసం జరిగే ఈ మహాసభల్లో రైతులు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చందనపల్లి గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కమిటీ సభ్యులు ఉప్పుల గోపాలు, పోలే సత్యనారాయణ, కొండ వెంకన్న, గ్రామ కార్యదర్శి గంగుల యాదయ్య, నాయకులు రూపని లింగయ్య, తంతనపల్లి సైదమ్మ, నల్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.రైతు సంఘం జాతీయ మహాసభలు మరియు నల్లగొండలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేసేందుకు గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు.

# దేవరకద్ర అభివృద్ధికి మరో భారీ ముందడుగు



## రూ.40 కోట్లతో ముచ్చింతల--ఫర్దిపూర్ హై లెవెల్ వంతెనకు శంకుస్థాపన

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 20 (వార్తా వేదిక సూర్య):

దేవరకద్ర నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి మరో కీలక ముందడుగు పడింది. కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామంలో రూ.40 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ముచ్చింతల--ఫర్దిపూర్ (ఎర్నాల గేట్ వరకు) హై లెవెల్ వంతెన నిర్మాణానికి రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంర్ ) కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వంతెన నిర్మాణం పూర్తయితే ముచ్చింతల, ఫర్దిపూర్, ఎర్నాల గేట్ పరిసర ప్రాంతాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో వాగులు, వరదల కారణంగా ఏర్పడే రవాణా ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు.

ఈ హై లెవెల్ వంతెనతో కౌకుంట్ల, దేవరకద్ర మండలాల పరిధిలోని పలు గ్రామాలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రజలు, రైతులు, విద్యార్థులు, వ్యాపారులు సులభంగా రాకపోకలు సాగించేందుకు అవకాశం



ఏర్పడనుంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మెరుగైన రహదారి, వంతెనల సౌకర్యాలు ఎంతో అవసరమని, అందులో భాగంగానే ఈ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.

అనంతరం దేవరకద్ర మండలం గుడిబండ గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## రాక్ హిల్స్ కాలనీ లో అన్నప్రసాద కార్యక్రమం

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 20 (వార్తా వేదిక సూర్య )

రాక్ హిల్స్ కాలనీ రోడ్ నెం. 06 శ్రీ శ్రీ గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా రాక్ హిల్స్ కాలనీ రోడ్ నెం. 06 నందు ఆదివారం మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమం లో మహిళలు, పిల్లలు కాలనీవాసులు, పెద్దలు, గౌరవ అధ్యక్షులు పెన్నా మోహన శర్మ,అధ్యక్షులు అయితగోని సైదులు గౌడ్, ప్రధాన కార్యదర్శి చిక్కల అంజయ్య, ట్రెజరర్: శ్రీ చెన్నోజు వెంకట నర్సింహా చారి, ఉపాధ్యక్షులు ఎర్రబోతుల అంజిరెడ్డి, శిగలంపట్ల శ్రీనివాస్, సహాయ కోశాధికారి అనుముల భరత్ కుమార్, సహాయ కార్యదర్శులు అయితగోని శ్రీనివాస్ గౌడ్, మూదదుడ్డ విజయ్, ప్రచార కార్యదర్శులు కారింగు శంకర్ గౌడ్,

చిక్కల శ్రవణ్, సలహాదారులు సుంకోజి నిరంజన్, చిలుకూరి శ్రీను,గోసుల భాస్కర్,చేతరాజపల్లి హరి,

సభ్యులు కూరెళ్ళ హరికృష్ణ,నర్ల రవీందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అయితగోని ఆంజనేయులు, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ర్యాంకులతో సంబంధం లేకుండా ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వాలి

### బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి...

వార్త వేదిక సూర్య నాగర్ కర్నూల్ జిల్లా తేది 20



ర్యాంకులతో సంబంధం లేకుండా దరఖాస్తు చేసుకున్న బీసీ విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వాలని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం రోజున బిసి ముఖ్య నాయకుల సమావేశంలో బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి పాల్గొని మాట్లాడుతూ బీసీ విద్యార్థులకు అమలు చేస్తున్న ఫీజు రియామర్స్మెంటు విషయంలో పదివేల ర్యాంకు నిబంధనను తక్షణమే ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు విద్యకు నోచుకోవడం లేదని, ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ ఎతివేసే ఆలోచనను మానుకోవాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12 లక్షల 50 వేల మంది విద్యార్థులు ఫీజు రీయంబర్స్మెంట్ పై ఆధారపడి చదువుతున్నారని బీసీ పొలిటికల్ జెఏసి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద చారి పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ జిల్లా నాయకులు సత్య శిలసాగర్, పాపాన్ని నరేందర్, నరేందర్ గౌడ్, రమేష్, శివ, కృష్ణ,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల కోసం రైతుల ఎదురుచూపులు.. ఎండిపోతున్న పంటలు..

### అడుగంటుతున్న బోర్లు.. మొక్కజొన్న పంటకు తీవ్ర నష్టం...

### ఆందోళనలో అన్నదాతలు.. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు...

మహబూబ్‌నగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 20 (వార్తా వేదిక సూర్య):



మహబూబ్ నగర్ జిల్లా లో వర్షాలు ముఖం చాటేయడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వానాకాలం సీజన్‌లో ఆశగా సాగు చేసిన పంటలకు ప్రస్తుతం నీటి ఎద్దడి ఎదురవడంతో అన్నదాతలు విలవిల్లాడుతున్నారు. ముఖ్యంగా మొక్కజొన్న పంటలు నీరు లేక ఎండిపోతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొంది.

వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని ఆశించి రైతులు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేశారు. అయితే వర్షాలు సకాలంలో కురవకపోవడంతో పొలాల్లో తేమ తగ్గిపోతోంది. మరోవైపు పంటలకు సాగునీరు అందించేందుకు ఆధారపడిన బోర్లు సైతం క్రమంగా అడుగంటిపోతుండటంతో రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది.

ఇప్పటికే పంటలు ఎదుగుతున్న దశలో ఉండటంతో నీరు అందకపోతే దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో మొక్కజొన్న మొక్కలు వాడిపోయి ఎండిపోతుండటంతో పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు.

వర్షాలు మరికొన్ని రోజులు కురవకపోతే పంటలను కాపాడుకోవడం కష్టమవుతుందని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం పరిస్థితిని పరిశీలించి రైతులకు అవసరమైన సాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు, పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు.

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 123
సోమవారం 21 సెప్టెంబర్ 2026

## తెలంగాణలో భూ దందాలు, శాంతిభద్రతలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి

### కాంగ్రెస్ ఎంపీలు ప్రజా సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావించాలి.. బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్ సెప్టెంబర్ 20 ( వార్త వేదిక సూర్య )
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భూ దందాలు, శాంతిభద్రతల సమస్యలు పెరిగిపోయాయని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో కల్వకుర్తి శ్రీనివాస్‌యాదవ్, సాయితేజ, రాజు, మహేశ్వరం బాధిత రైతు నరేష్ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజలు కాంగ్రెస్, బీజేపీలకు చెరో ఎనిమిది ఎంపీ స్థానాలు ఇచ్చారని, ప్రజా సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావించాల్సిన బాధ్యత ఎంపీలపై ఉందని ప్రవీణ్‌కుమార్ అన్నారు. అయితే కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్ తదితరులు ప్రైవేటు వ్యక్తుల ఆస్తుల వద్దకు వెళ్లి దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు ముందుగానే ప్రకటించి వెళ్తున్నప్పటికీ డీజీపీ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎంపీలు చేయాల్సిన పని ఇదేనా అని నిలదీశారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై దాడి చేసేందుకు అరికెపూడి గాంధీ అనే ఎమ్మెల్యే పోలీసుల సహాయంతో వెళ్లారని ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. హరీశ్‌రావు పొలాల వద్దకు పోలీసు బందోబస్తుతో కాంగ్రెస్ నాయకులను పంపించారని అన్నారు. ముఖ్యమంత్రి ప్రైవేటు ఆస్తుల వద్దకు ఎవరైనా వెళ్తే ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తుందా అని ప్రశ్నించారు. ప్రజలు అధికార పీఠంపై కూర్చోబెట్టింది ఇందుకోసమేనా అని నిలదీశారు.

**రాష్ట్రంలో భూ దందాలు జరుగుతున్నాయంటూ ఆరోపణలు**

తెలంగాణలో భూ దందాలు కొనసాగుతున్నాయని ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి భూ వ్యవహారాల్లో అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి ప్రాతినిధ్యం వహిస్తున్న గద్వాల ప్రాంతంలో కులాంతర వివాహం చేసుకున్నందుకు దళిత కుటుంబంపై దాడి జరిగిందని పేర్కొన్నారు.

తుమ్మలూరులో రూ.300 కోట్ల విలువైన భూమిని అధికార పార్టీ ఎమ్మెల్యే కబ్జా చేశారని ఆరోపించిన ఆయన.. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని తెలిపారు. తుమ్మలూరుకు వెళ్లి బాధితులకు అండగా నిలుస్తామని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు చేస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న భూ దందాలకు సంబంధించిన వివరాలను ప్రజలు తమకు అందించాలని కోరారు. అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని హెచ్చరించారు.

**శాంతిభద్రతలపై ప్రభుత్వాన్ని నిలదీత**

తెలంగాణలో శాంతిభద్రతలు దారుణంగా దెబ్బతిన్నాయని ప్రవీణ్‌కుమార్ అన్నారు. నాగోల్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు తుమ్మల యుగంధర్ అనుచరుడిగా పేర్కొంటున్న వ్యక్తి ఒక హత్యకు పాల్పడ్డాడని ఆరోపించారు. ఈ ఘటనపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రాన్ని 2023 నుంచి 'ఎల్ కాంగో' పట్టి పీడిస్తోందని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు పోరాడిన నాయకుల ఇళ్ల ముందు కాంగ్రెస్ ఎంపీలు రాజకీయ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు.

**మహిళా వ్యాపారవేత్త అంశంపై విచారణ జరపాలి**

ప్రకటనల పనుల నిమిత్తం ముఖ్యమంత్రిని కలవడానికి వెళ్లిన ఒక మహిళా వ్యాపారవేత్తను సీఎం సన్నిహితుడి వద్దకు పంపించారని, గెస్ట్‌హౌస్‌కు రావాలని చెప్పినట్లు ఆ మహిళ సామాజిక మాధ్యమాల్లో పేర్కొన్నారని ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ అంశంపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మహిళను గెస్ట్‌హౌస్‌కు రమ్మన్న వ్యక్తి ఎవరు, గెస్ట్‌హౌస్ ఎక్కడ ఉందో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మల్లు రవి గుర్తించాలని అన్నారు. రాష్ట్రం ఇప్పటికే పోక్సో కేసులకు అడ్డాగా మారిందని వ్యాఖ్యానించారు.

**బండి సంజయ్‌పై విమర్శలు**

బండి సంజయ్ పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ ఎదుట లొంగిపోవాలని ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణలో రాజకీయాలు చేసే నైతిక అర్హత ఆయనకు లేదని విమర్శించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా న్యాయ సంహిత చట్టాల రూపకల్పనలో భాగస్వామిగా ఉన్న బండి సంజయ్.. తెలంగాణ ప్రజల నమ్మకాన్ని కోల్పోయారని ఆరోపించారు.

ప్రైవేటు ఆస్తులపై దాడులు, భూ వ్యవహారాలు, శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు.

## కురుమూర్తి స్వామి క్షేత్ర అభివృద్ధికి మహర్దశ



### రూ.110 కోట్లతో ఎలివేటెడ్ కారిడార్.. జూలై నాటికి పూర్తి చేయాలని ఆదేశాలు

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 20 (వార్తా వేదిక సూర్య):
చిన్నచింతకుంట మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. క్షేత్రానికి వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే ఉద్దేశంతో రూ.110 కోట్లతో నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్‌తో కూడిన ఘాట్ రోడ్డు నిర్మాణ పనులను రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (+వీ=) కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని ఆర్అండ్‌బీ అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. పనుల్లో వేగం పెంచి నిర్ణీత గడువులోగా నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాల్లో రాజీ లేకుండా పనులు చేపట్టాలని సూచించారు.

అనంతరం మంత్రులు, ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ వచ్చే జూలై నాటికి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు, భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. నిర్మాణం పూర్తయితే కురుమూర్తి క్షేత్రానికి వచ్చే భక్తుల రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని పేర్కొన్నారు.

**భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యం**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ



కురుమూర్తి స్వామి క్షేత్ర అభివృద్ధి, భక్తుల సౌకర్యార్థం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి రూ.110 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కురుమూర్తి క్షేత్రానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారని, వారికి మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం ఎంతో అవసరమని అన్నారు. ఎలివేటెడ్ కారిడార్, ఘాట్ రోడ్డు నిర్మాణం పూర్తయితే క్షేత్రానికి చేరుకునే భక్తులకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడటంతో పాటు, కురుమూర్తి ప్రాంత అభివృద్ధికి కూడా దోహదపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

నిర్మాణ పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించడంతో పనులు మరింత వేగవంతం కానున్నాయి.

## సమాన వాటా కోసం పాదయాత్ర

### షాద్‌నగర్ చేరుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 20 (వార్తా వేదిక సూర్య):
రాజ్యాధికారంలో బడుగు, బలహీన వర్గాలకు సముచిత వాటా కల్పించాలనే డిమాండ్‌తో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపట్టిన పాదయాత్ర ఆదివారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణానికి చేరుకుంది.

ఈ సందర్భంగా ఆయన స్థానిక చౌరస్తాలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నారు. అనంతరం ఓ ఫంక్షన్ హాల్‌లో భోజన కార్యక్రమం నిర్వహించిన తర్వాత మీడియా సమావేశంలో తన పాదయాత్ర ఉద్దేశాలు, డిమాండ్లపై మాట్లాడనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

రాజ్యాధికారంలో అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలని, జనాభా ప్రాతిపదికన ఆయా వర్గాలకు తగిన ప్రాతినిధ్యం, వాటా కల్పించాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని పాదయాత్ర నిర్వాహకులు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు కోమటి, బ్రాహ్మణ తదితర వర్గాలకు కూడా రాజకీయ ప్రాతినిధ్యంలో అన్యాయం జరుగుతోందని వారు పేర్కొన్నారు.

"ఎంతో మాకు అంత వాటా" అనే నినాదంతో అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో సముచిత భాగస్వామ్యం కల్పించే వరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. షాద్‌నగర్‌లో తీన్మార్ మల్లన్న పాదయాత్రకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించేందుకు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఏర్పాట్లు చేశారు.



## మహబూబ్‌నగర్





## కాంగ్రెస్ చేతకాని పాలనతో ప్రజలు విసిగిపోయారు

### మళ్లీ కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు: హరీశ్‌రావు

### కరెంట్ సరఫరాపై ఎంపీ చామల, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బహిరంగ చర్చకు రావాలి

### ఫిరాయింపు హామీలు, రైతు సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసిన మాజీ మంత్రి

హైదరాబాద్ సెప్టెంబర్ 20 ( వార్తా వేదిక సూర్య )
కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతో ప్రజలు విసిగిపోయారని, మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం రావాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని మోటకొండూరు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిరబోయిన మల్లేష్ యాదవ్, వేణు ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి, ప్రభుత్వ విప్ ఉన్నప్పటికీ వందలాది మంది సీనియర్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరడం ప్రజల్లో మార్పునకు సంకేతమని హరీశ్‌రావు పేర్కొన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలు కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు.

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సునీతా మహేందర్‌రెడ్డి, భిక్షమయ్య గౌడ్, పైళ్ల శేఖర్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నేతలు కర్నె ప్రభాకర్, క్యామ మల్లేశం, మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**కరెంట్ సరఫరాపై బహిరంగ చర్చకు రావాలి**

కేసీఆర్ హయాంలో 24 గంటల విద్యుత్ సరఫరా జరిగితే, ప్రస్తుతం రైతులకు 6 నుంచి 7 గంటల కరెంట్ మాత్రమే అందుతోందని హరీశ్‌రావు ఆరోపించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, తక్కువ వోల్టేజీ కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మోటార్లను పంచుకుని నీటిని పారించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు.

భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలకు దమ్ముంటే రాత్రి సమయంలో ఆలేరు నియోజకవర్గంలోని ఏదైనా విద్యుత్ సబ్‌స్టేషన్ వద్దకు రావాలని సవాల్ చేశారు. రైతులకు కరెంట్ ఎందుకు సక్రమంగా అందడం లేదో బహిరంగ చర్చ ద్వారా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

కృష్ణా నదిలో నీరు ఉన్నప్పటికీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో ఐదు పంపులకు రెండింటినే నడుపుతున్నారని ఆరోపించారు. ఏఎంఆర్, ఎస్ఎల్‌బీసీ పంపులను కూడా వెంటనే ప్రారంభించాలని కోరారు. పట్టిసీమ, వెలిగొండ, రాయలసీమ ఎత్తిపోతల పథకాల ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు నీరు వెళ్తున్నా తెలంగాణకు తగిన నీటి వాటా అందడం లేదని విమర్శించారు.

**ఎరువులు, రైతుబంధుపై ప్రభుత్వాన్ని నిలదీత**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఎకరాకు రూ.15 వేల చొప్పున ఇస్తామని హామీ ఇచ్చి, ఆ తర్వాత పరిమితంగా నిధులు విడుదల చేశారని విమర్శించారు. రైతు బీమా పథకాన్ని కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు.

కేసీఆర్ పాలనలో రైతులకు ఇంటివద్దకే యూరియా బస్తాలు అందేవని, ప్రస్తుతం ఎరువుల కోసం రైతులు క్యూలలో నిలబడుతున్నారని పేర్కొన్నారు. డీఏపీ ధర పెరిగిందని ఆరోపించారు. వడ్ల కొనుగోళ్లలో తరుగు పేరుతో రైతులకు నష్టం జరుగుతోందని, మిల్లర్లు, దళారుల వ్యవహారంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బొగ్గు కొరత పేరుతో యాదాద్రి, భద్రాద్రి, కొత్తగూడెం విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారని హరీశ్‌రావు ఆరోపించారు. కరెంట్ కోతలకు, సాగునీటి కొరతకు ఎల్‌నినోను సాకుగా చూపుతున్నారని విమర్శించారు. ఇది ప్రకృతి కారణంగా వచ్చిన కరువు కాదని, ప్రభుత్వ వైఫల్యం వల్ల ఏర్పడిన పరిస్థితి అని అన్నారు.

**22ఏ నిషేధిత జాబితాపై విమర్శలు**

మోటకొండూరు, ఆలేరు, భువనగిరి ప్రాంతాల్లో రైతులు, పేదలకు చెందిన భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చి వాటి విలువను తగ్గించారని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రజల భూముల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

ఫైళ్ల ఆమోదం, బిల్లుల చెల్లింపుల్లో కమిషన్లు వసూలు చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. ప్రభుత్వ అవినీతి ఆరోపణలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమని, ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు.

**హామీల అమలుపై ప్రశ్నలు**

కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని హరీశ్‌రావు విమర్శించారు. వృద్ధులకు నెలకు రూ.2,000 చొప్పున 33 నెలలకు రూ.66 వేల బకాయి ఉందని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500, గొర్రెల పంపిణీ, గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియా వంటి హామీలు అమలు కాలేదని అన్నారు.

ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరుతో విద్యార్థులకు ప్రకటించిన ఆర్థిక సాయం అందలేదని, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిలిచిపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రెండు లక్షల ఉద్యోగాల హామీని కూడా ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు, వైద్య పరికరాల కొరత ఉందని హరీశ్‌రావు ఆరోపించారు. కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో జాప్యం జరుగుతోందని అన్నారు.

**ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తాం**

రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో రెండో దశ, కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా కోసం ఎంపీలు ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని హరీశ్‌రావు సూచించారు. ఆరు గ్యారెంటీల అమలు కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని ప్రశ్నించాలని అన్నారు.

తెలంగాణ సాధన కోసం పోరాడిన కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసినట్లు పేర్కొంటున్న వ్యాఖ్యలను హరీశ్‌రావు ఖండించారు. కేసీఆర్ పాలన కంటే మెరుగైన పాలన అందించగలిగితే రైతుబంధు, పింఛన్లు, 24 గంటల విద్యుత్ వంటి పథకాలను మరింత మెరుగ్గా అమలు చేయాలని సవాల్ చేశారు.

యువత, విద్యార్థులు అక్రమ కేసులకు భయపడవద్దని, రైతులు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని హరీశ్‌రావు తెలిపారు. పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అన్యాయం చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

## గణేష్ నిమజ్జనంలో డీజే లకు అనుమతి లేదు




### శాంతిభద్రతలు, ప్రజల ఆరోగ్యం దృష్ట్యా కఠిన చర్యలు: ఎస్పీ డి.జానకి

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 20 (వార్తా వేదిక సూర్య):
గణేష్ నిమజ్జనం సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా నిమజ్జన ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టమ్ వినియోగానికి ఎలాంటి అనుమతి లేదని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి, స్పష్టం చేశారు.

శబ్ద కాలుష్య నియంత్రణకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పులు, ఆదేశాలు, అమలులో ఉన్న చట్టపరమైన నిబంధనల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనుమతి లేకుండా డీజే లు వినియోగించడం, అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బంది కలిగించడం లేదా పోలీసుల ఆదేశాలను ఉల్లంఘించడం జరిగితే గణేష్ ఉత్సవాల నిర్వాహకులు, డీజే ఆపరేటర్లపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ప్రజల ఆరోగ్యం కూడా బాధ్యతే...**

అధిక శబ్దం వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు, ఇతర సున్నిత వర్గాల ప్రజలకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని ఎస్పీ పేర్కొన్నారు. గణేష్ నిమజ్జన వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఆనందంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

**నిర్వాహకులు నిబంధనలు పాటించాలి..**

నిమజ్జన ఊరేగింపులో పోలీసు శాఖ సూచించిన మార్గాలు, సమయాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా నిర్వాహకులు స్వచ్ఛంద సేవకులను ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్ వైర్లు, ట్రాఫిక్, అత్యవసర వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

మహిళలు, చిన్నారులు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారి భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొనడం, ఇతరులకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తించడం, పోలీసులతో వాగ్వాదానికి దిగడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.

అనుమతి లేని డీజే లు లేదా అధిక శబ్దాన్ని కలిగించే సౌండ్ సిస్టమ్‌లను ఏర్పాటు చేయరాదని స్పష్టం చేశారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా అవాంఛనీయ పరిస్థితులు కనిపిస్తే వెంటనే సమీప పోలీసులకు, జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ 8712659360 లేదా 112కు సమాచారం అందించాలని సూచించారు.

జిల్లాలో గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపడుతున్నామని ఎస్పీ డి.జానకి తెలిపారు. ప్రజలు, ఉత్సవాల నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించి నిబంధనలు పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# రామన్నపేట-పల్లెపహాడ్ రోడ్డును వెంటనే మరమ్మతులు చేయాలి

- ప్రమాదకరంగా మారిన గుంతలపై ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే స్పందించాలి
- దుబ్బాకలో రోడ్డుపై నీటి గుంతల్లో కూర్చొని సిపిఎం సర్పంచుల వినూత్న నిరసన






**రామన్నపేట, సెప్టెంబర్ 20 (వార్తా వేదిక సూర్య) :** రామన్నపేట నుంచి పల్లెపహాడ్ వరకు ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసమై, అడుగడుగునా భారీ గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారినా ప్రభుత్వం, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో దుబ్బాక, మునిపంపుల గ్రామాల సర్పంచులు వినూత్న నిరసన చేపట్టారు. దుబ్బాక గ్రామంలో రోడ్డుపై ఏర్పడిన నీటి గుంతల్లో కూర్చొని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ రామన్నపేట--పల్లెపహాడ్ రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరిందన్నారు. రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి,వర్షాలు కురిసినప్పుడు వాటిలో నీరు నిలవడంతో గుంతలు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, విద్యార్థులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రతిరోజూ ఈ రహదారి మీదుగా అనేక గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారని, రహదారి దుస్థితి కారణంగా ప్రయాణ సమయం పెరగడంతో పాటు వాహనాలు దెబ్బతింటున్నాయని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు వెళ్లే రోగులు, విద్యార్థులు, ఉద్యోగులు,రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రోడ్డంతా ధ్వంసమై ప్రజల ప్రయాణాలు నరకప్రాయంగా మారుతున్నా, కనీసం తాత్కాలికంగా గుంతలను పూడ్చేందుకు తట్టెడు మట్టి కూడా పోయలేని స్థితిలో ఆర్‌ఆండ్‌బి అధికారులు వ్యవహరించడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడే వరకు అధికారులు స్పందించకపోవడం సరికాదన్నారు. ప్రజా పాలన అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న ఇంత తీవ్రమైన సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికైనా కళ్లు తెరిచి రహదారి సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు. మునిపంపుల సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం, దుబ్బాక సర్పంచ్ గట్టు నర్సింహ మాట్లాడుతూ, రామన్నపేట--పల్లెపహాడ్ రహదారి దుస్థితిపై సంబంధిత అధికారులకు పలుమార్లు సమస్యను తెలియజేసినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా రహదారిని నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ముందుగా ప్రమాదాలను నివారించేందుకు రోడ్డుపై ఉన్న అన్ని గుంతలను తక్షణమే పూడ్చాలని, అనంతరం పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టి నాణ్యమైన రహదారిని నిర్మించాలని డిమాండ్ చేశారు. రహదారి మరమ్మతుల విషయంలో అధికారులు కాలయాపన చేయకుండా అత్యవసర చర్యల కోసం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కోరారు. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి రోడ్డు సమస్యను పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని సీపీఎం సర్పంచులు హెచ్చరించారు. ప్రజల భద్రతకు సంబంధించిన ఈ సమస్యను ప్రభుత్వం ఇకనైనా అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి నగేష్, జంపాల అండాలు, మండల కమిటి సభ్యులు తొలుపునూరి శ్రీనివాస్, మేడి గణేష్, పల్లివాడ ఉప సర్పంచ్ పావిరాల మత్స్యగిరి, శాఖ కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్,నాయకులు తొలుపునూరి చంద్రశేఖర్,పుట్టల ఉదయ్ కుమార్,గంటెపాక శివ కుమార్,దండిగ నర్సింహ,ఉంద్రాతి నర్సింహ, జోగుల శ్రీనివాస్,గాదె పరమేష్, మేడి భాషయ్య, వేముల మల్లేశం,కంబాలపల్లి శ్రీశైలం కార్యకర్తలు,దుబ్బాక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర క్రీడల జట్టుకు యాదాద్రి జిల్లా విద్యార్థులు ఎంపిక

## ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



**ఆలేరు( సూర్య వేదిక వార్త) సెప్టెంబర్ 20:**

బీర్ల, ఫౌండేషన్ సౌజన్యంతో ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన సబ్ జూనియర్ బాలికలు 122 మంది జూనియర్ బాలల విభాగంలో 115 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ ఎంపికలో ప్రతిభ చాటిన విద్యార్థులు, బాలికల విభాగంలో 14, బాలుర విభాగంలో, 14 మంది విద్యార్థులు ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన క్రీడాకారులు ఈనెల, 26 నుండి 29 వరకు, రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ లో జరుగు రాష్ట్ర క్రీడలలో పాల్గొంటారు. క్రీడాకారులకు బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత క్రీడా దుస్తులు అందజేయడం జరిగింది. వారు మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థులకు శారీరక శక్తిగా దేశ దాడుర్యం గా ఉంటారని పోలీసు ఆర్మీ ఉద్యోగాలు అర్హులు అవుతారని అన్నారు ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు, పూల నాగయ్య అధ్యక్షతన వహించారు. అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ములుగు నియోజకవర్గ, బిజెపి ఇన్చార్జి, బూర మహేందర్ యాదవ్, ఆలేరు పట్టణ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు వ్యాయామ ఉపాధ్యాయులు మాదాస్ జోసెఫ్, కార్యదర్శి చిందం విజయ్, కుమార్ డా. ఆంజనేయులు, పట్టణ కౌన్సిలర్లు మల్లెల సరిత, జట్ట నీరజ సిద్ధులు మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు నీలం పద్మ, కాంగ్రెస్ నాయకులు ఎంఏ ఎజాజ్, మల్లెల శ్రీకాంత్, ఆలేరుఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు, పూల చంద్రకుమార్, ఫారా నంది రాహుల్ తేజభాస్కర్ యాట సందీప్, మంగళగిరి మంగళగిరి నరేష్, రిప్రిస్ రాకేష్, మరాటి లింగస్వామి, ఆంజనేయులు, రవి ఈశ్వర్, చందు, రేకు బాల నరసయ్య, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా కళా జాతరను విజయవంతం చేయాలి

- విమలక్క 50 ఏళ్ల సాంస్కృతిక ప్రస్థానానికి జేజేలు
- ప్రజా సంఘాల పిలుపు

**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 20 ,వార్త వేదిక సూర్య :**అరుణోదయ సాంస్కృతిక సమాఖ్యలో విమలక్క 50 ఏళ్ల సాంస్కృతిక ప్రస్థానాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో ఈ నెల 26 నుంచి 28 వరకు నిర్వహించనున్న 50 గంటల ఆట--పాట--మాట కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమ ప్రచారంలో భాగంగా శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విమలక్క ఒక వ్యక్తి మాత్రమే కాదని, సామూహిక శక్తికి ప్రతీకగా ప్రజా ఉద్యమాల్లో తనదైన పాత్ర పోషించారని పేర్కొన్నారు. బాల్యం నుంచే తండ్రి వెంట నడుస్తూ ప్రజా ఉద్యమ పాటలను ఆలపిస్తూ ఉద్యమ బాట పట్టారని తెలిపారు. ఐదు దశాబ్దాల సాంస్కృతిక ప్రయాణంలో అనేక నిర్బంధాలు, ఆటుపోట్లను ఎదుర్కొంటూ ప్రజా పాటను ప్రజల్లోకి తీసుకెళ్లారని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో విమలక్క ఆలపించిన పాటలు ప్రజలను ఉద్యమంలో భాగస్వామ్యం చేయడంలో కీలక పాత్ర పోషించాయని నాయకులు పేర్కొన్నారు. ఆమె 50 ఏళ్ల సాంస్కృతిక ప్రస్థానాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ప్రజా కళా జాతరలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి భానోతు భాస్కర్ నాయక్, జెన్నీ వెన్నెల సమన్వయం చేయగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి, భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, దళిత ఐక్యవేదిక అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, సామాజిక ఉద్యమ నాయకులు సురుపంగ శివలింగం, నాగారం శంకర్, ఇటుకల దేవేందర్, దాసరి లక్ష్మయ్య, వి. దాసు, ధీరావత్ రాజేష్ నాయక్, సురుపంగ రవి, బుగ్గ జ్యోతి, మోహన్ నాయక్, భరత్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**బీబీనగర్ సెప్టెంబర్ 20 వార్తా వేదిక సూర్య :**బీబీనగర్ మండలంలోని కొండమడుగు జడ్పీ హైస్కూల్ 1994 95 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు చిన్ననాటి జ్ఞాపకాలను పూర్తి చేసుకొని ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పన్నాల గురువారెడ్డి, చెవ్వ పనస రెడ్డి, ఎడిజర్ల భూపాల్, నరేందర్ రెడ్డి, చెవ్వ అనిత,మాధవరెడ్డి, కే మల్లేష్ , గార్లపాటి భాను ప్రకాష్, జల్లి శ్రీనివాస్, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శశికాంత్, షరీఫా, హనుమాన్ దాస్, గోవర్ధన్ దాస్, బాలరాజ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డివైడర్ ని ఢీ కొట్టి మల్టీ కొట్టిన కారు

## తుట్టిలో తప్పిన ఘోర రోడ్డు ప్రమాదం



**అడ్డగూడూర్, సెప్టెంబర్ 20 (వార్తా వేదిక సూర్య) :** మండల పరిధిలోని చౌళ్ళరామారం స్టేజి వద్ద ఆదివారం హైదరాబాద్ నుండి తిరుమలగిరి కి వెళున్న కారు అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టగా కారు మల్టీ కొట్టి తుట్టిలో ఘోర రోడ్డు ప్రమాదం తప్పింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలగిరి చెందిన డ్రైవర్ పొన్నం సందీప్, తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామానికి చెందిన బండారి సోమక్క తన అమ్మమ్మను హైదరాబాదు నుండి తిరుమలగిరి కి కారులో తీసుకొస్తుండగా ఈ యాక్సిడెంట్ లో బండారి సోమక్క తలకు గాయాలు కాగా ఆమెను తిరుమలగిరి నాగ నందు హాస్పిటల్ కి తరలించడం జరిగిందని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

# విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి




**వలిగొండ: సెప్టెంబర్ 20: ( వార్తా వేదిక సూర్య ):**

వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి చెందిన ఏనుగుల ఐలయ్య తండ్రి సత్తయ్య తన వ్యవసాయ బావి వద్ద మోటార్ కు కరెంటు రాకపోవడంతో, ట్రాన్స్ఫార్మర్ వద్దకు వెళ్ళి ఏబి స్విచ్ ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు చేతి వేళ్ళకు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినాడు. ఈ విషయంపై మృతుని యొక్క కుమారుడు ఎనుగుల శివ చేసిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా వలిగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపినారు.

# అసత్య ప్రచారాలపై చర్యలు తీసుకోవాలి

- సోషల్ మీడియాలో పరువు ప్రతిష్టలకు భంగం కలిగించేలా ప్రచారం చేస్తున్నారని ఆరోపణ



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 20 ,వార్త వేదిక సూర్య :**తనపై అసత్య ఆరోపణలు, దూషణలు, బెదిరింపులతో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. అవేస్ ఉల్ రహమాన్ పోలీసులను కోరారు. ఈ మేరకు భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు ఫిర్యాదు చేసినట్లు ఆయన వెల్లడించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో అవేస్ ఉల్ రహమాన్ మాట్లాడుతూ.. తనపై ఎలాంటి ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ, వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే విధంగా కొందరు సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా దూషణలు, బెదిరింపులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి ప్రచారాల వల్ల తన పరువు, ప్రతిష్టలకు నష్టం కలుగుతోందని తెలిపారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టులు, వ్యాఖ్యలు, ప్రచారానికి సంబంధించిన అంశాలపై పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాలని కోరారు. తప్పుడు ప్రచారానికి పాల్పడినట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. తనపై జరుగుతున్న ప్రచారాన్ని చట్టపరంగా ఎదుర్కొంటానని, వాస్తవాలను ప్రజలకు తెలియజేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని అవేస్ ఉల్ రహమాన్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో పురపాలక కౌన్సిలర్ బురాన్, ఎస్సీ సెల్ విభాగం నాయకుడు దర్గాయి హరిప్రసాద్, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో ఎద్దు మృతి..

## బాధిత రైతును ఆదుకోవాలని వినతి



**మోటకొండూరు/వార్త వేధిక సూర్య :-**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కొండాపూర్ గ్రామంలో కరెంటు షాక్ తగిలి ఒక ఎద్దు మృతి చెందింది. గ్రామానికి చెందిన రైతు కొప్పుల శ్రీనివాస్ రెడ్డి (తండ్రి సత్తిరెడ్డి)కి చెందిన ఎద్దు ఆదివారం ఉదయం 7:27 గంటల సమయంలో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. సాగు పనుల సమయంలో చేతికొచ్చిన మూగజీవం కళ్లెదుటే మృత్యువాత పడటంతో రైతు శ్రీనివాస్ రెడ్డి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నాడు. ఊహించని ఈ ప్రమాదంతో తీవ్రంగా నష్టపోయిన బాధిత రైతును ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని తోటి రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# భువనగిరి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా గణనాథుని శోభాయాత్ర

- విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించిన పోత్నక్ ప్రమోద్ కుమార్



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 20 ,వార్త వేదిక సూర్య :**భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గణనాథుని శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భువనగిరి నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# వినాయకుని మండపంవద్ద అన్నదానం



**ఆలేరు(, సూర్య వేదిక వార్త) సెప్టెంబర్ 20:**

ఆలేరు మండలం గొల్ల ను,కొండ గ్రామంలోని వంచగూడెం కాలనీలో మణికంఠ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక మండపం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకుఅన్న సంతర్పణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్ మధు



**ఆలేరు సెప్టెంబర్20, ( వార్తా వేదిక సూర్య):**

ఆలేరు మండల పరిధిలోని సారాజిపేట గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్ కంతి, మధు అనంతరం ముందుగా, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు,సారాజిపేట గ్రామ సర్పంచ్ కంతి మధు, వారు మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రభుత్వంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేస్తున్నామని, ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే లక్ష్యమని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్, తదితరులు పాల్గొన్నారు,

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 123 || సోమవారం || సెప్టెంబర్, 21, 2026



# యాదాద్రి భువనగిరి

# నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

**- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి**

భువనగిరి టౌన్, సెప్టెంబర్ 20 ,వార్త వేదిక సూర్య :వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు అధికారులను ఆదేశించారు. ఆదివారం భువనగిరి పట్టణంలోని భువనగిరి చెరువును ఆయన పరిశీలించి నిమజ్జన ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.నిమజ్జన ప్రాంతంలో భద్రతా చర్యలు, పారిశుద్ధ్యం, విద్యుత్, తాగునీరు, బారికేడింగ్ తదితర ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## గణపతి మండపం వద్ద అన్నదానం కార్యక్రమం





యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 20 (వార్త వేదిక సూర్య) నవరాత్రి ఉత్సవాలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఎం తుర్కపల్లి మండల్ గొల్లగూడెం గ్రామంలో ఈరోజు జండా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది అన్నదాత బబ్బురి శంకర్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న పారిశామికవేత్త మోహన్ రెడ్డి గొల్లగూడెం గ్రామ సర్పంచ్ ధరావత్ రమేష్ నాయక్ పల్లెపాడు గ్రామ సర్పంచ్ పంగుల బాలకృష్ణ గొల్లగూడెం ఉప సర్పంచ్ బబ్బురి సాయికుమార్ ఆత్మ కమిటీ డైరెక్టర్ గూడ రాజిరెడ్డి యూత్ నంబర్స్ సురేష్ వెంకటేష్ శ్రీనివాస్ అనిల్ వెంకటేష్ యాదగిరి కిషోర్ అరవింద్ భాను భరత్ చిన్న హరి బన్నీ పాల్గొనడం జరిగింది

## హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



చౌటుప్పల్, సెప్టెంబర్ 20 (వార్త వేదిక సూర్య) చౌటుప్పల్ మున్సిపాలిటీ హ్యాండ్లూమ్ మార్కెట్లో కాలనీ లో హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శ్రీ వినాయకుడి మండపం వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోగదాల పావని రమేష్ గౌడ్, కౌన్సిలర్ పిల్లల మరి మధుసూదన్, యూత్ సభ్యులు రాజేష్ రామకృష్ణ నవీన్ భాస్కర్ రమాశంకర్ ఎస్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మండపం వద్ద అన్నదానం



తుంగతుర్తి, సెప్టెంబర్ 20 (వార్త వేదిక సూర్య): గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలోని చింతల్లగడ్డలో మహాత్మా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం పరిగెల మధు–శైలజ దంపతులు తన కుమారుడు కీ.శే. పరిగల యశ్వంత్ జ్ఞాపకార్థంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గణపతి వద్ద కుటుంబ సభ్యులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిగల సత్యనారాయణ పద్మ, పరిగల మహేష్ రేణుక, యూత్ సభ్యులు గ్రామస్తులు తదితరు పాల్గొన్నారు.

# ఘనంగా మోటకొండూరు ప్రెస్ క్లబ్ ప్రథమ వార్షికోత్సవం



మోటకొండూరు/ వార్త వేధిక సూర్య :- మోటకొండూరు మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మోటకొండూరు ప్రెస్ క్లబ్ మొదటి వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రెస్ క్లబ్ నిరంతరం కృషి చేస్తుందని సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చామల మహేందర్ రెడ్డి(వార్త), ఉపాధ్యక్షుడు షేక్ ఉస్మాన్(ప్రజాపక్షం), ప్రధాన కార్యదర్శి గుర్రాల నాగరాజు(జనంసాక్షి), సంయుక్త కార్యదర్శి సుధగాని నవీన్ గౌడ్(మన తెలంగాణ), కోశాధికారి కంది చంద్రకళ రెడ్డి(ప్రజాదర్బార్), సహాయ కార్యదర్శులు కోల పరశురాములు(నేటి వాస్తవాలు), గట్టిగొప్పుల శ్రీనివాస్(నినాదం) తదితరులు పాల్గొన్నారు.

# మారమ్మవాడలో గణేష్ మండపం వద్ద అన్నదానం

**అన్నదాత దేశపాక కృష్ణ స్వామి వసంత కుటుంబ సభ్యులు**



వలిగొండ, సెప్టెంబర్ 20 (వార్తా వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మారమ్మవాడ కాలనీలో యువ స్టార్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.దేశపాక కృష్ణస్వామి––వసంత కుటుంబ సభ్యులు గణేష్ మహారాజుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గణేష్ మండపం వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గణేష్ మహారాజుకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు.అన్నదాన కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.దేశపాక కృష్ణస్వామి బంధుమిత్రులు, స్నేహితులు కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాద వితరణలో సహకరించారు.మహిళలు సైతం అధిక సంఖ్యలో పాల్గొని గణేష్ మహారాజును దర్శించుకున్నారు.యువ స్టార్ యూత్ కమిటీ సభ్యులు కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఉత్సాహంగా కొనసాగింది.

## ఆరెగూడెం యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇరుముడి సినిమా ప్రదర్శన



చౌటుప్పల్ సెప్టెంబర్ 20 వార్తా వేదిక సూర్య

చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామంలో శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం పదో వార్డులో 7వ రోజు పూజలు పదో వార్డ్ మెంబర్ కందుల శ్రీశైలం శిరీష దంపతులు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. అనంతరం వారి ఆధ్వర్యంలో ఇరుముడి సినిమా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో యువసేన యూత్ అసోసియేషన్ కార్యక్రమం సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కట్ట నాగరాజు కట్ట భరత్ ఎన్ మహేష్ కే అభినవ్ నిశాంత్ మహేష్ మధు గోపి పాల్గొన్నారు

## బీజేవైఎం రక్తదాన శిబిరం



బొమ్మలరామారం సెప్టెంబర్ 20 వార్తా వేదిక సూర్య. సేవ సంకల్ప్ అభియాన్ కార్యక్రమం సందర్భంగా ఆదివారం బొమ్మలరామారం మండలం చీకటి మామిడిలో బీజేవైఎం మండల అధ్యక్షులు జూపల్లి సాయికుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా బిజే వై ఎమ్ అధ్యక్షులు దయ్యాల కుమారస్వామి బొమ్మలరామారం మండల అధ్యక్షులు వినోద్ నాయక్ జిల్ల మరియు మండల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రక్తదానంతో మోదీ జన్మదిన వేడుకలు

**- దీజీవీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం..**

**76 మంది స్వచ్ఛందంగా రక్తదానం**



భువనగిరి, సెప్టెంబర్ 20,వార్త వేదిక సూర్య :ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా యువ మోర్చా (దీజీవీ) భువనగిరి పట్టణం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. దీజీవీ భువనగిరి పట్టణ అధ్యక్షుడు మామిడోజు పవన్ కుమార్ నేతృత్వంలో పట్టణంలోని ఎస్ఎస్ఆర్ కాలేజీ, బస్టాండ్ సమీపంలో ఈ కార్యక్రమం జరిగింది. శిబిరంలో 76 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ మాట్లాడుతూ.. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని దీజీవీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత పెద్ద సంఖ్యలో రక్తదానానికి ముందుకు రావడం సంతోషకరమని తెలిపారు.దీజీవీ భువనగిరి పట్టణ అధ్యక్షుడు మామిడోజు పవన్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజా సేవలో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. 76 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. రాజకీయ కార్యక్రమాలతో పాటు ప్రజలకు ఉపయోగపడే సామాజిక సేవా కార్యక్రమాలను దీజీవీ కొనసాగిస్తుందని పేర్కొన్నారు. రక్తదానం మహాదానమని, యువత సేవా కార్యక్రమాల్లో మరింతగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాయ దశరథ, జిల్లా ఉపాధ్యక్షుడు పట్నం శ్రీనివాస్, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పద్మతి జగన్మోహన్ రెడ్డి, దీజీవీ జిల్లా అధ్యక్షుడు దయ్యాల కుమార్, భువనగిరి పట్టణ బీజేపీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, కౌన్సిలర్లు బండారి స్వర్ణలత, యాస్మి, న్నలమాస్ వెంకటేశ్వర్లు, మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధురి చంద్ర, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు గాయపాక పృథ్వీ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉదుత భాస్కర్, కృష్ణాచారి, సూర్వి శ్రీనివాస్, రమేష్ కోటి, డా. జె. భరత్, బట్టు క్రాంతి, రత్నపురం ప్రవీణ్, బొల్లారం మధు, రావుల సంతు తదితరులు పాల్గొన్నారు.బీజేపీ, దీజీవీ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు.

# బారీకేడ్లను ఢీకొన్న కారు ఇద్దరికి గాయాలు



మోత్కూరు/ అడ్డగూడూరు సెప్టెంబర్ 20 (వార్త వేదిక సూర్య): అడ్డగూడూరు మండల పరిధిలోని చౌళ్ళరామరం గ్రామంలో ఆదివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.. స్థానికులు ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..హైదరాబాద్ నుంచి స్వగ్రామమైన సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామానికి వెళ్తున్న కారు అదుపుతప్పి చౌళ్ళరామారంలో సర్వీస్ రోడ్డు ప్రారంభంలో ఏర్పాటు చేసిన బారీకేడ్లను ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయాలయ్యాయి. గొట్టిపర్తి గ్రామానికి చెందిన 75 ఏళ్ల సోమక్క తిరుమలగిరి కి చెందిన తమ మనువడు( 21) కలిసి వారు ప్రయాణిస్తున్న టి.ఎస్. 10 ఈ.ఎఫ్ 9655 కారు అదుపుతప్పి బారికేడ్లను బలంగా ఢీ కొట్టింది. అడ్డగూడూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సంఘట స్థలాన్ని పరిశీలించి. ప్రమాదానికి గల కారణాలపై వివరాలు సేకరించారు. తొర్రూరుబిబితిరుమలగిరి జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటు చేసుకోవడంతో వాహనాలకు ఇబ్బందులు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు.ఈ ప్రమాదంలో ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయని ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం తిరుమలగిరి ఓ ప్రైవేట్ ఆసుపత్రి తరలించినట్లు తెలిపారు.

## వినాయకుడి వద్ద పూజలు నిర్వహించిన వార్డు మెంబర్ రాజశేఖర్ రెడ్డి



తుంగతుర్తి, సెప్టెంబర్ 20 (వార్త వేదిక సూర్య): గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలోని మర్రిగడ్డలో ఎస్వీఆర్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద వార్డు మెంబర్ పూలపెల్లి రాజశేఖర్ రెడ్డి మరియు సుతారపు పున్నం వేరు వేరుగా ఆదివారం రాత్రి కుటుంబ సభ్యులతో గణపతి వద్ద ప్రత్యేక పూజలు

## ముషిపట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం ఎన్నిక

మోత్కూరు, సెప్టెంబర్ 20 ( వార్త వేదిక సూర్య): మండలంలోని ముషిపట్ల కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షులుగా బుషిపాక రమేష్ ,ఉపాధ్యక్షులుగా కొల్లూరి మల్లయ్య, కార్యదర్శిగా మద కాశీం లను ఆ గ్రామ సర్పంచ్ పైళ్ల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బుషిపాక రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపతానికి తన వంతుగా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తండ సత్తయ్య,ఉప సర్పంచ్ నోముల అంజయ్య,మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు కొల్లు రమేష్,చేవెళ్లి బీరయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎరసానపల్లి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పాలి

**రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ సభ్యులు వర్రే వెంకటేశ్వర్లు.**

మోత్కూరు,సెప్టెంబర్ 20 (వార్త వేదిక సూర్య); గ్రామాలల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు పోలీసులు కృషి చేయాలని రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ సభ్యులు డాక్టర్ వర్రే వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం రాత్రి ఆయన మండలంలోని సదర్శాపూర్ లో రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ సభ్యులుగా తొలిసారి స్వగ్రామానికి వచ్చిన డా వర్రే వెంకటేశ్వర్లు కు స్థానిక యువకులు, మహిళలు,గ్రామస్తులు పెద్దఎత్తున డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికి,శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మంటపాల వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణను స్వయంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా డా వర్రే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజకీయలకతీతంగా గ్రామాలల్లో ఆయా పండుగలు,ఎన్నికల సమయాలల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అరాచక శక్తులను ముందస్తుగా గుర్తించి పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించాలని సూచించారు. గ్రామస్థాయిలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నట్లయితే కక్షలు,తగాదాలకు చోటు ఉండదని,గ్రామాలల్లో అభివృద్ధి సైతం జరుగుతుందని తెలిపారు. వినాయక నిమజ్జనాలను గ్రామాలల్లో స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**